# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com






హైదరాబాద్ | బుధవారం 16-6-2021 | RNI No.52865/93-Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 264 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## విద్య ద్వారానే సమాజంలో మార్పు : ఎమ్మెల్సీ కవిత




జగిత్యాల, జూన్ 15: : విద్య ద్వారానే సమాజంలో నూతన మార్పులు తీసుకు రావడం సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. చదువుతోనే అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, గాంధీ అన్యాయాలపై పోరాడారని గుర్తు చేశారు. జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, పాలకవర్గ అభినందన సభలో ఎమ్మెల్సీ పాల్గొని మాట్లాడారు.

అనేక పుస్తకాలు చదివిన విజ్ఞానంతో సీఎం కేసీఆర్ తెలంగాణ విముక్తిలో కీలక పాత్ర పోషించారన్నారు.

రాష్ట్రంలో పటిష్టమైన లైబ్రరీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు అందుబాటులో లైబ్రరీలు ఉంచుతామన్నారు. జగిత్యాలలోని 15 మండలాలలో లైబ్రరీలు ఉన్నాయి. మరో మూడు మండలాలో సైతం ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా కేంద్రంలో నూతన లైబ్రరీకి త్వరలో కొత్త చైర్మన్ ఆధ్వర్యంలో శంకుస్థాపన జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.అలాగే జగిత్యాలలో ఈ ? లైబ్రరీ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. జగిత్యాల లైబ్రరీని మోడల్ లైబ్రరీగా మార్చేందు?క కృషి చేస్తామని హామీనిచ్చారు.

జిల్లాలో బీసీ స్టడీ సర్కిల్, ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. బీసీలకు అండగా టీఆర్ఎస్ ఉంటుందన్నారు. రాష్ట్రంలో బలీయమైన శక్తిగా టీఆర్ఎస్ ఎదుగుతున్నదని ఎమ్మెల్సీ తెలిపారు.

## 63.25 లక్షల మంది రైతులకి రైతుబంధు నిధులు

హైదరాబాద్ , జూన్ 15:ఖరీఫ్ సీజన్ సందర్భంగా 63.25 లక్షల మంది రైతులు రైతు బంధు ద్వారా లబ్ధి పొందుతారని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. రైతుల ఖాతాల్లో రూ.7,508 కోట్లను జమ చేస్తామని పేర్కొన్నారు. 150.18 లక్షల ఎకరాలకు సంబంధించిన రైతుబంధు సాయాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. రైతుల పెట్టుబడి సాయం కోసం కేసీఆర్ ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన రైతు బంధు పథకం దేశంలోనే మొట్టమొదటి కార్యక్రమమని, ఆ తర్వాత మరిన్ని రాష్ట్రాలూ తెలంగాణను అనుసరిస్తున్నాయని కేటీఆర్ చెప్పారు. కరోనా మహమ్మారి సమయంలోనూ రైతు బంధు పథకం నిరాటంకంగా కొనసాగుతోందని తెలిపారు. ఇది రైతు ప్రభుత్వమని, రైతుల రాష్ట్రమని పేర్కొన్నారు. రైతుబంధుతో బాసట, రైతుభీమాతో ఊరట, 24 గంటల ఉచిత కరెంటుతో ప్రోత్సాహం అందిస్తోందని మంత్రి కేటీఆర్ చెప్పారు.

## ఈ నెల 16న వివాటెక్ అయిదో సంచికను ఉద్దేశించి కీలకోపన్యాసం చేయనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జూన్ 15:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ నెల 16న సాయంత్రం 4 గంటల వేళ లో వివాటెక్ అయిదో సంచిక ను ఉద్దేశించి కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. వివా టెక్ 2021 కార్యక్రమం లో కీలకోపన్యాసం ఇవ్వడానికి ప్రధాన మంత్రి ని గౌరవ అతిథి గా ఆహ్వానించడమైంది.

ఈ కార్యక్రమం లో పాలుపంచుకొనే ఇతర ప్రముఖ వక్తల లో ఫ్రాన్స్ అధ్యక్షుడు శ్రీ ఇమేనుయెల్ మేక్రోన్, స్పెయిన్ ప్రధాని శ్రీ పెడ్రో సాంచెజ్ లతో పాటు యూరోప్ లోని వివిధ దేశాల కు చెందిన మంత్రులు/ఎంపీ లు కూడా ఉన్నారు. ఏపల్ సిఇఒ శ్రీ టిమ్ కుక్, ఫేస్ బుక్ చైర్‌మన్ మరియు సిఇఒ శ్రీ మార్క్ జకర్ బర్గ్, మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంటు శ్రీ బ్రాడ్ స్మిత్ తదితర కార్పొరేట్ నేత లు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన నున్నారు.

వివాటెక్ అనేది యూరోప్ లో జరిగే అతి పెద్దదైన డిజిటల్, స్టార్ట్ అప్ కార్యక్రమాల లో ఒకటి. 2016వ సంవత్సరం నుంచి ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని ప్యారిస్ లో జరుపుతున్నారు. ఈ కార్యక్రమాన్ని ఫ్రాన్స్ కు చెందిన ప్రముఖ మీడియా గ్రూపు లెస్ ఇకోస్ ప్రముఖ అడ్వర్‌టైజింగ్, మార్కెటింగ్ రంగం లోని ప్రముఖ సంస్థ అయిన పబ్లిసిస్ గ్రూప్ తో కలసి నిర్వహిస్తోంది.

ఈ కార్యక్రమం సాంకేతిక విజ్ఞాన రంగం లో, స్టార్ట్ అప్ ఇకో సిస్టమ్ లో భాగం పంచుకొంటున్న సంస్థల ను ఒకే చోటు లో సమావేశపరుస్తోంది.

రి ప్రదర్శన లు, పురస్కారాలు, బృంద చర్చలు, స్టార్ట్ అప్ పోటీ లు ఈ కార్యక్రమం లో భాగం గా ఉంటాయి. వివాటెక్ అయిదో సంచిక ను ఈ సంవత్సరం లో జూన్ నెల 16వ తేదీ నుంచి అదే నెల 19వ తేదీ మధ్య కాలం లో నిర్వహించనున్నారు.

## సీజేఐ ఎన్వీ రమణకు తీర్థప్రసాదాలు అందజేసిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

యాదాద్రి భువనగిరి, జూన్ 15: : యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ దంపతులకు మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జగదీష్ రెడ్డి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ సతీసమేతంగా యాదాద్రీశుడిని మంగళవారం ఉదయం దర్శించుకున్న విషయం విదితమే. ఆలయం వద్ద ఎన్వీ రమణ దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎన్వీ రమణ దంపతులు బాలాలయంలో ప్రత్యేక పూజలు, అర్చన, అభిషేకం నిర్వహించి మొక్కు చెల్లించుకున్నారు. అర్చకులు వారికి వేదాశీర్వచనం చేసి, స్వామివారి శేషవస్త్రం, చిత్రపటంతోపాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ఈఓ సీజేఐ దంపతులకు ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు.

## కావేటి లక్ష్మీనారాయణ పార్థివదేహానికి మంత్రి కేటీఆర్ నివాళులు



హైదరాబాద్ , జూన్ 15: టీఆర్ఎస్ నాయకుడు, పార్టీ ఇన్సూరెన్స్ విభాగం నిర్వాహకుడు కావేటి లక్ష్మీనారాయణ (57) సోమవారం గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. లక్ష్మీనారాయణ పార్థివదేహానికి మంత్రి కేటీఆర్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కావేటి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన కావేటి ఆరున్నరేండ్లుగా టీఆర్ఎస్ ఇన్సూరెన్స్ విభాగం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. హైదరాబాద్ మూసాపేటలో ఉంటున్న లక్ష్మీనారాయణకు సోమవారం గుండెపోటు రావడంతో దవాఖానకు తరలిస్తుండగా ప్రాణాలు విడిచారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు, కోడలు పుణెలో వైద్యులు. ఒక కుమార్తె కెనడాలో, మరొకరు హైదరాబాద్‌లో ఉంటున్నారు. టీఆర్ఎస్ కార్యకర్తల ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ సాఫీగా కొనసాగేందుకు లక్ష్మీనారాయణకు పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ బాధ్యతలు అప్పగించారు. లక్ష్మీనారాయణ మృతిపై సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తంచేశారు. కావేటి మరణంతో సేవాతత్పరత, నిబద్ధత గల నాయకుడిని పార్టీ కోల్పోయిందని విచారం వ్యక్తంచేశారు.

## సీజేఐని కలిసిన శాసనమండలి ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి

హైదరాబాద్ , జూన్ 15:: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణను రాజ్ భవన్‌లో రాష్ట్ర శాసనమండలి ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ భాను ప్రసాద రావు మర్యాదపూర్వకంగా కలిశారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియామకమైనందుకు ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. జస్టిస్ ఎన్వీ రమణ హయాంలో న్యాయ వ్యవస్థ మరింత ఉన్నత స్థితికి చేరుకుంటుందని ఆకాంక్షించా

## క్లాట్ 2021 : పరీక్ష తేదీని ప్రకటించిన కన్సార్టియం

న్యూఢిల్లీ, జూన్ 15:కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) 2021 కోసం కన్సార్టియం ఆఫ్ నేషనల్ లా యూనివర్శిటీస్ (సీఎన్ఎల్‌యూ) కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది. కొత్త షెడ్యూల్ ప్రకారం ఈ పరీక్షను జూలై 23 న ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. ఇంతకుముందు ఈ పరీక్షను జూన్ 13 న నిర్వహించేందుకు నిర్ణయించారు. కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ కారణంగా ఈ పరీక్షను వాయిదా వేశారు. 22 జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు (ఎన్ఎల్‌యూ), అనేక ఇతర క్లాట్ అనుబంధ న్యాయ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అందించే అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాంలలో ప్రవేశానికి నిర్వహిస్తారు.

ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు రెండు గంటలు సమయం ఇస్తారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు ముగుస్తుంది. దరఖాస్తు చివరి తేదీ తర్వాత పరీక్షా కేంద్రాల ప్రాధాన్యతను మార్చడానికి అభ్యర్థులకు అవకాశం ఇవ్వనున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులో ప్రవేశానికి పరీక్ష 120 నిమిషాలు ఉంటుంది. పరీక్షలో 150 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు అడుగుతారు. తప్పు సమాధానానికి 0.25 మార్కుల నెగటివ్ మార్కింగ్ కూడా ఉంటుంది. పరీక్షలో ఇంగ్లిష్, కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, లీగల్ రీజనింగ్, లాజికల్ రీజనింగ్, క్వాంటిటేటివ్ టెక్నిక్స్‌కు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. పీజీ క్లాట్ పరీక్ష కూడా 120 నిమిషాలపాటు ఉంటుంది. మొదటి విభాగంలో 100 ఆబ్జెక్టివ్ రకం ప్రశ్నలు ఉంటాయి. తప్పు సమాధానానికి 0.25 మార్కుల నెగటివ్ మార్కింగ్ ఉంటుంది. రెండవ విభాగంలో రెండు వివరణాత్మక వ్యాసాలు రాయాల్సి ఉంటుంది.

## యాదాద్రిని దర్శించుకున్న సీజేఐ ఎన్వీ రమణ దంపతులు



యాదాద్రి,జూన్ 15: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు యాదాద్రిలో లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి యాదాద్రి చేరుకున్న జస్టిస్ రమణకు తెలంగాణ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, జగదీశ్ రెడ్డితో పాటు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి జస్టిస్ ఎన్వీ రమణ యాదాద్రికి వచ్చారు. దేవాలయంలో ఎన్వీ రమణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు చెల్లించుకున్నారు. అర్చకులు వారికి వేదాశీర్వచనం చేసి, స్వామివారి శేషవస్త్రం, చిత్రపటంతోపాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. తర్వాత ఆయన ఆలయ పునర్నిర్మాణ పనులను సందర్శించారు. ప్రధాన ఆలయానికి ఉత్తర దిశలో చేపట్టిన నిర్మాణ పనులు, ప్రెసిడెన్షియల్ విల్లా కాంప్లెక్స్ పనులు, ఆలయ నగరిని జస్టిస్ ఎన్వీ రమణ పరిశీలించనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన నేపథ్యంలో ఆలయం వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా, ఎన్వీ రమణతో పాటు తెలంగాణ సిఎం కేసీఆర్, గవర్నర్ తమిళసై పాల్గొనాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల వారిద్దరూ యాదాద్రి రాలేకపోయారు.

## విజయవాడ లాడ్జిలో యాదాద్రివాసి మృతి

అమరావతి, జూన్ 15:ఏపీలోని విజయవాడలో గల హనుమాన్‌పేటలోని లాడ్జిలో ఓ యువకుడు మృతిచెందాడు. మృతుడిని యాదాద్రి జిల్లా వెలిగొండ మండలం ఆరూర్ నివాసి నాగరాజుగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించారు.

## సూర్యాపేటలో కర్నల్ సంతోష్‌బాబు విగ్రహావిష్కరణ



సూర్యాపేట, జూన్ 15:: భారత్-చైనా సరిహద్దులో విధులు నిర్వర్తిస్తూ భారతావని కోసం వీరోచితంగా పోరాడి అమరుడైన కర్నల్ సంతోష్ బాబు విగ్రహాన్ని సూర్యాపేటలో ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన కర్నల్ సంతోష్ బాబు 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. లద్దాఖ్‌లో వాస్తవాధీన రేఖ వెంట గతేడాది జూన్ 15న చైనా సైనికులతో జరిగిన ఘర్షణలో సూర్యాపేటకు చెందిన సంతోష్‌బాబుతో పాటు మరికొందరు సైనికులు అమరులైన విషయం తెలిసిందే.

దేశం కోసం ప్రాణాలు అర్పించిన సంతోష్‌బాబు వీరోచిత పోరాట స్ఫూర్తి ఎప్పటికీ గుర్తుండిపోయేలా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## సంతోష్‌బాబు కుటుంబానికి ప్రభుత్వం పూర్తి అండ : మంత్రి కేటీఆర్

సూర్యాపేట, జూన్ 15: : అమరవీరుడు, కర్నల్ సంతోష్‌బాబు కుటుంబానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. భారత్-చైనా సరిహద్దులో విధులు నిర్వర్తిస్తూ భారతావని కోసం వీరోచితంగా పోరాడి అమరుడైన కర్నల్ సంతోష్ బాబు తొమ్మిది అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి కేటీఆర్ మంగళవారం సూర్యాపేటలో కోర్టు చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోర్టు చౌరస్తాకు కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తాగా మంత్రి నామకరణం చేశారు. అనంతరం జరిగిన విగ్రహావిష్కరణ సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు.

కర్నల్ సంతోష్‌బాబు త్యాగాన్ని దేశం ఎన్నటికీ మరవదన్నారు. సంతోష్‌బాబు అమరుడై అప్పుడే ఏడాది గడిచిదంటే నమ్మలేకపోతున్నామన్నారు. ఎంతకాలం జీవించామన్నది కాదు.. ప్రజలు గుర్తుంచుకునేలా జీవించాలన్నారు. సీఎం కేసీఆర్ కల్నల్ సంతోష్‌బాబు కుటుంబానికి ఇచ్చిన గౌరవం, సముచిత స్థానం భారత సైన్యం మొత్తానికి ధైర్యాన్నిచ్చిందన్నారు. సంతోష్‌బాబు కుటుంబానికి సీఎం పెద్దఎత్తున సాయం చేశారనే ఆరోపణలు వచ్చాయి. కానీ సైన్యంలో ప్రతి కుటుంబానికి అండగా నిలిచేలా సీఎం నిర్ణయం ఉందన్నారు.



సూర్యాపేట ప్రజలకు స్ఫూర్తినిచ్చేలా సంతోష్‌బాబు విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామన్నారు. ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపేలా సంతోష్‌బాబు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అత్యద్భుతం అని తెలిపారు. కల్నల్ సంతోష్‌బాబు విగ్రహ శిల్పి శ్రీనివాస్‌రెడ్డికి మంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు.

## ఎమ్మెల్సీ కవితకు మంత్రి కొప్పుల దంపతుల కానుక



హైదరాబాద్ , జూన్ 15:టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జగిత్యాల జిల్లా పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆమెను తమ ఇంటికి ఆహ్వానించిన తెలంగాణ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు ఆమెకు ఆత్మీయ కానుకను అందించారు. ఈ విషయాన్ని తెలుపుతూ కొప్పుల ఈశ్వర్ ట్వీట్ చేశారు. 'నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా కరీంనగర్‌లోని మా నివాసానికి ఆత్మీయంగా ఆహ్వానించి, సంప్రదాయ బద్ధంగా ఆడపడుచు కానుక అందించడం జరిగింది' అని కొప్పుల ఈశ్వర్ చెప్పారు. చిరునవ్వులు చిందిస్తూ ఎమ్మెల్సీ కవిత మంత్రి కొప్పుల దంపతుల కానుకను స్వీకరించారు.

### చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కం॥ సురభామలు మెచ్చెడి - సుం
దరుడై నటుడై, వెలుగుచు - ధనదగు శైలికి
తెర పై వేల్పుగ నిలిచిన
వర గుణుడగు "మిథునచక్రవర్తి"ని దలతున్!!

-రాధశ్రీ



( జూన్ 16 నటుడు మిథున్ చక్రవర్తి జననం..)

సెల్: 9494481210

# వైట్‌గూడ్స్‌పై పరిశ్రమ వర్గాల వారితో చర్చించిన కేంద్ర మంత్రి శ్రీ పియూష్ గోయల్

న్యూఢిల్లీ, జూన్ 15:వైట్‌గూడ్స్ (ఏసీలు, ఎల్ఈడీ) పై ఇండస్ట్రీ అన్ ప్రొడక్షన్ లింక్డ్ ప్రోత్సాహక పథకం (పీఎల్ఐ) గురించి కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీ పియూష్ గోయల్ పరిశ్రమల వర్గాల వారితో ఈ రోజు ముచ్చటించారు. ఈ పథకం కింద దరఖాస్తులను తీసుకొనే ప్రక్రియ రేపటి నుంచి మూడు నెలల పాటుగా తెరిచి ఉండనుంది. ఈ నేపథ్యంలో పథకంపై అభిప్రాయాలను తెలుసుకోవడానికి గాను కేంద్ర మంత్రి పరిశ్రమ వర్గాల వారితో ముచ్చటించారు. కీలకమైన 13 రంగాలకు 2021-22 బడ్జెట్‌లో పీఎల్ఐ పథకాలకు రూ.1.97 లక్షల కోట్ల నిధులను ప్రకటించారు. పీఎల్ఐ ద్వారా ఐదు సంవత్సరాల్లో కనీసం 500 బిలియన్ డాలర్ల ఉత్పత్తి కార్యక్రమాలను చేపట్టగలమని అంచనా. పీఎల్ఐ మాత్రమే రానున్న ఐదు సంవత్సరాలలో మొత్తం ఉత్పాదక ఉత్పత్తిలో 1/4వ భాగాన్ని విస్తరించగలదు. రానున్న 5 సంవత్సరాల కాలంలో ఈ పథకం ద్వారా కనీసంగా కోటి మందికి ఉపాధి లభించగలదని అంచనా. వైట్‌గూడ్స్‌పై పీఎల్ఐ పథకం ఏప్రిల్ 16న తెలియజేయబడింది. భారతదేశంలో వైట్ గూడ్స్ తయారీదారుల కోసం ఉత్పత్తి లింక్డ్ ప్రోత్సాహక పథకం యొక్క స్కీమ్ మార్గదర్శకాలు 2021 జూన్ 4 న జారీ చేయబడ్డాయి. ఈ పథకానికి 2021-22 నుండి 2028-29 వరకు రూ.6,238 కోట్ల మేర అవుట్‌లే కలదు. దీని ద్వారా ఐదు సంవత్సరాల పాటు.. పెరుగుతున్న అమ్మకాలపై 4 శాతం నుండి 6 శాతం ప్రోత్సాహాన్ని అందిస్తుంది.

భారత్ సత్తాను చాటుతుంది..

పరిశ్రమల అధినేతలను ఉద్దేశించి మంత్రి శ్రీ పియూష్ గోయల్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో తయారీ ఛాంపియన్లను తయారు చేయడానికి ఈ వినూత్న పథకం ప్రవేశపెట్టినట్టుగా తెలిపారు. రానున్న రోజుల్లో భారత వృద్ధి కథను ప్రధానంగా పీఎల్ఐ పథకం నాయకత్వం వహిస్తుందని ఆయన అన్నారు. ఈ పథకం ఖర్చు - పోటీతత్వం, నాణ్యత, సమర్థత, మేటి సాంకేతికతలను అందుబాటులోకి.. తీసుకు వస్తుంది. ప్రపంచ సప్లై చెయిన్ల అవనికపై భారతదేశం తమ వాదనల్ని చాటుకునేందుకు పీఎల్ఐ ఉపయోగపడుతుంది.. తద్వారా పోటీ, తులనాత్మక ప్రయోజనాలను పీఎల్ఐ పెంపొందిస్తుందని మంత్రి చెప్పారు. ఈ పథకం సామర్థ్యం మరియు సత్తాను సృష్టించేందుకు భారతీయ తయారీని ఇది రీబూట్ చేస్తుంది అని అన్నారు. ఈ పథకం కింద అర్హత కలిగిన సంస్థల ఎంపికను పారదర్శకంగాను, సమయానుసారంగా జరుగుతుందని శ్రీ గోయల్ తెలిపారు.

# 15సీఏ/15సీబీ ఆదాయపన్ను పత్రాల ఎలక్ట్రానిక్ దాఖలులో వెసులుబాటు

న్యూఢిల్లీ, జూన్ 15:ఆదాయపన్ను చట్టం-1961 ప్రకారం, 15సీఏ/15సీబీ ఫారాలను ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే దాఖలు చేయాలి. ప్రస్తుతం, పన్ను చెల్లింపుదారులు ఫారం 15సీఏను, ఫారం 15సీబీలో చార్టర్డ్ అకౌంటెంట్ సర్టిఫికెట్‌తో కలిపి ఈ-ఫైలింగ్ చేస్తున్నారు. విదేశీ చెల్లింపులు ఏమైనా ఉంటే, ఆ పత్రాన్ని అధీకృత డీలర్‌కు సమర్పించే ముందే వీటిని ఈ-ఫైలింగ్ చేస్తున్నారు.

ఫారం 15సీఏ, 15సీబీని ఎలక్ట్రానిక్ పద్ధతిలో సమర్పించడంలో పన్ను చెల్లింపుదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వాటిని భౌతిక రూపంలోనే అధీకృత డీలర్లకు సమర్పించే వెసులుబాటు కల్పించారు. ఇందుకు ఈ నెల 30 వరకు గడువిచ్చారు. విదేశీ చెల్లింపుల ప్రయోజనం కోసం అధీకృత డీలర్లు ఆ ఫారాలను ఈ నెల 30 వరకు అంగీకరించాలని సూచించారు. డాక్యుమెంట్ ఐడెంటిఫికేషన్ నంబర్ ఇవ్వడానికి, ఈ ఫారాలను తర్వాతి తేదీలో అప్‌లోడ్ చేసే సౌకర్యాన్ని కొత్త ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో కల్పిస్తారు.

# ఈటలలో ఉన్న కమ్యూనిస్టు చనిపోయాడా ?



హైదరాబాద్ , జూన్ 15:మాజీ మంత్రి ఈటల రాజేందర్ వామపక్ష సిద్ధాంతాలు ఏమయ్యాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రశ్నించారు. తనది కమ్యూనిస్టు భావజాలం అని చెప్పుకునే ఈటల రాజేందర్ బీజేపీలో ఎలా చేరారని నిలదీశారు. బీజేపీలో చేరకముందు ఈటలకు పరాభవం ఎదురైందని, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో ఈటల ఎందుకు చేరలేదో చెప్పాలని ప్రశ్నించారు. ఆస్తులను కాపాడుకోవడం మినహా ఏం ఉద్ధరిద్దామని ఈటల బీజేపీలో చేరారు. తెలంగాణకు బీజేపీ ఏమిచ్చిందని, ఏమి ఉద్ధరించడానికి ఆపార్టీలో చేరారని కడియం సూటిగా ప్రశ్నించారు. సీఎం కేసీఆర్‌పై వాడిన భాష సరిగా లేదన్నారు. వేల కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్న ఈటల ఫ్యూడల్ వ్యవస్థ గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు.

ఐదేళ్ల క్రితమే సీఎంతో మనస్పర్థలు వస్తే ఇప్పుడు ఆత్మాభిమానం గుర్తుకు వచ్చిందా? అని అడిగారు. దాదాపు 26 లక్షల రూపాయల రైతు బంధు తీసుకున్న ఈటల.. రైతు బంధు గురించి తప్పుగా ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. నిన్నమొన్నటి వరకు నల్ల చట్టాలు, టీకాల వ్యవహారంపై బీజేపీని విమర్శించిన ఈటల.. ఆ పార్టీలోనే చేరడం సిగ్గుచేటని విమర్శించారు. ఉద్యమ పార్టీ టీఆర్ఎస్ ఈటలకు రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిందని, పార్టీలో అన్ని పదవులను అనుభవించి ఇప్పుడు ఇష్టానుసారంగా మాట్లాడటం ఆయన విజ్ఞతకు నిదర్శమని కడియం పేర్కొన్నారు.

# వైఎస్ఆర్ వాహనమిత్ర ఆర్థిక సాయం విడుదల

అమరావతి, జూన్ 15:వరుసగా మూడో ఏడాది వైఎస్ఆర్ వాహనమిత్ర అమలు చేశామని సీఎం జగన్ తెలిపారు. ఆటో, క్యాబ్ డ్రైవర్ల కష్టాలను పాదయాత్రలో నేరుగా చూడటం ద్వారా వాహనమిత్ర పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ఇబ్బందులు పడుతున్న ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 'వైఎస్ఆర్ వాహనమిత్ర' పథకం కింద ఆర్థిక సహాయం అందజేస్తోంది. కరోనా గడ్డు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది నెల రోజుల ముందుగానే వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం జగన్ మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ వాహనమిత్ర పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. వరుసగా మూడో ఏడాది వైఎస్ఆర్ వాహనమిత్ర అమలు చేశామని తెలిపారు. ఆటో, క్యాబ్ డ్రైవర్ల కష్టాలను పాదయాత్రలో చూశామన్న సీఎం జగన్.. టీడీపీ హయాంలో ఆటో, క్యాబ్ డ్రైవర్లను పెనాల్టీలతో వేధించిన విషయాన్ని గుర్తుచేశారు. 3,648 కి.మీ సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నామని, 2.48 లక్షల మందికి రూ.248.47 కోట్ల నగదు జమ చేస్తున్నామన్నారు. 2.48 లక్షల మందిలో దాదాపు 84% పేదవర్గాల వారే ఉన్నారని ఈ సందర్భంగా సీఎం జగన్ పేర్కొన్నారు. వాహనాల మరమ్మతులు, బీమా, ఇతర ఖర్చుల కోసం ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున ఈ ఏడాది 2,48,468 మంది లబ్ధిదారులకు ఈ పథకం కింద ప్రయోజనం కలుగుతుంది. వరుసగా మూడో ఏడాది కూడా ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయనుండటం విశేషం. నేడు జమ చేసిన నగదుతో కలిపి ఇప్పటివరకు రూ.759 కోట్లను డ్రైవర్లకు ప్రభుత్వం అందజేసింది.

# ఎడారీకరణ.. భూసార క్షీణత.. కరువులపై ఐక్యరాజ్య సమితి ఉన్నతస్థాయి చర్చల సందర్భంగా ప్రధానమంత్రి కీలకోపన్యాసం

హైదరాబాద్ , జూన్ 15:ప్రపంచవ్యాప్తంగా "ఎడారీకరణ.. భూసార క్షీణత.. కరువు"లపై ఐక్యరాజ్య సమితి ఉన్నతస్థాయి చర్చల సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కీలకోపన్యాసం చేశారు. "ఎడారీకరణ నివారణపై ఐక్యరాజ్య సమితి భాగస్వాముల సమాఖ్య 14వ సదస్సు" (యూఎన్‌సీసీడీ) అధ్యక్షుడి హోదాలో ప్రధానమంత్రి ఈ చర్చల ప్రారంభ కార్యక్రమంలో ప్రసంగించారు. అన్నిరకాల ప్రాణుల, జీవనోపాధులకు ఆలంబనగా నిలిచే ప్రాథమిక పునాది భూమేనని ఈ సందర్భంగా శ్రీ మోదీ స్పష్టం చేశారు. తదనుగుణంగా భూమితోపాటు సహజ వనరులపై అత్యంత తీవ్ర ఒత్తిడిని సాధ్యమైనంత వరకూ తగ్గించాలని ఆయన పిలుపునిచ్చారు. "మనపై గురుతర బాధ్యత ఉందన్నది సుస్పష్టం. అయినా, మన కర్తవ్యాన్ని నెరవేర్చగలం.. మనమంతా కలసికట్టుగా ముందడుగు వేయగలం" అని ప్రధానమంత్రి ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.

భూసార క్షీణత సమస్య పరిష్కారం దిశగా భారత్ చేపట్టిన చర్యల గురించి ప్రధానమంత్రి ఈ సందర్భంగా వివరించారు. భూసార క్షీణత సమస్యలను అంతర్జాతీయ వేదికలపై ప్రముఖంగా ప్రస్తావించడంలో భారత్ ఎంతో చొరవ చూపిందని ఆయన చెప్పారు. ఆ మేరకు భూమి లభ్యత సహా సారథ్యం మెరుగుకు 2019నాటి ఢిల్లీ తీర్మానం పిలుపునిచ్చిందని గుర్తుచేశారు. తదనుగుణ లింగ-ప్రాధాన్య పరివర్తనాత్మక పథకాల రూపకల్పన అవసరాన్ని నొక్కిచెప్పారు. భారత్‌లో గడచిన 10 ఏళ్లలో 3 మిలియన్ హెక్టార్ల అదనపు అటవీకరణను సాధించినట్లు తెలిపారు. దీంతో అడవుల విస్తీర్ణం నేడు దేశ వైశాల్యంలో దాదాపు నాలుగోవంతుకు పెరిగిందని ప్రధానమంత్రి వివరించారు.

భూసార క్షీణత తటస్థీకరణపై భారత్ తన జాతీయ లక్ష్యాన్ని సాధించే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నదని శ్రీ మోదీ వెల్లడించారు. "ఇందులో భాగంగా 2030 నాటికి భూసారం క్షీణించిన 26 మిలియన్ హెక్టార్ల భూమి పునరుద్ధరణ లక్ష్యంగా కృషి చేస్తున్నాం. ఆ మేరకు 2.5 నుంచి 3 బిలియన్ టన్నుల బొగ్గుపులుసు వాయువుకు సమానమైన హరితవాయు ఉద్గారాల శోషణపై మా వంతు బాధ్యతను నెరవేర్చగలమని భావిస్తున్నాం" అని ప్రధానమంత్రి ప్రకటించారు.

గుజరాత్‌లోని బన్నీ ప్రాంతంలోగల 'రాన్ ఆఫ్ కచ్'లో చేపట్టిన భూమి పునరుద్ధరణ గురించి ప్రధానమంత్రి ఈ సందర్భంగా ఉదాహరించారు. అక్కడ తగు చర్యలు చేపట్టిన తర్వాత భూసారం పెరగడంతోపాటు ఉత్పాదకత ఇనుమడించడం, తద్వారా ఆహార భద్రత సిద్ధించి, జీవనోపాధి మార్గాలు మెరుగుపడటం వంటి పరిణామాలను ఆయన వివరించారు. బన్నీ ప్రాంతంలో భూమి పునరుద్ధరణకు చేపట్టిన చర్యల్లో భాగంగా పచ్చికబయళ్లను అభివృద్ధి చేశామని చెప్పారు. దీనివల్ల భూసార క్షీణతను తటస్థీకరించడం సాధ్యమైందన్నారు. ఇది వన సంబంధ కార్యకలాపాలకు మద్దతునిచ్చిందని, దీంతోపాటు పశుసంవర్ధక కార్యకలాపాలను ప్రోత్సహించడంతో ప్రజల జీవనోపాధి మెరుగుపడిందని ఆయన వివరించారు. "ఇదే స్ఫూర్తితో భూమి పునరుద్ధరణకు మనం సమర్థ వ్యూహాలు రూపొందించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో దేశీయ పద్ధతులను ప్రోత్సహించడమూ అవశ్యం" అని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు.

భూమి పునరుద్ధరణ వ్యూహాల రూపకల్పనలో సాటి వర్ధమాన దేశాలకు భారత్ 'దక్షిణ-దక్షిణ' సహకార స్ఫూర్తితో తోడ్పాటునిస్తున్నదని చెప్పారు. ఈ చేయూతలో భాగంగా భూసార క్షీణత సమస్యల పరిష్కారంలో శాస్త్రీయ విధానాన్ని ప్రోత్సహించేందుకు భారత్‌లో నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రధాని తెలిపారు. "మానవ కార్యకలాపాల ఫలితంగా క్షీణించిన భూసారాన్ని పునరుద్ధరించడం మానవాళి సమష్టి బాధ్యత. తదనుగుణంగా భవిష్యత్తరాలకు ఆరోగ్యకర భూగోళాన్ని అందించడం మనందరి పవిత్ర కర్తవ్యం" అని ఉద్బోధిస్తూ ప్రధానమంత్రి తన ఉపన్యాసాన్ని ముగించారు.

# ఈ ఏడాది అక్టోబర్‌లో దుబాయ్‌లో జరగబోయే వరల్డ్ ఎగ్జిబిషన్లో భారత అంతరిక్ష శక్తి అన్ని కోణాల్లో ప్రదర్శిస్తామని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు

హైదరాబాద్ , జూన్ 15:ఢిల్లీలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈశాన్య ప్రాంత అభివృద్ధజ (డోఓఎన్ఈ ఆర్) మంత్రి (ఇండిపెండెంట్ ఛార్జ్), పిఎంఓ, సిబ్బంది, ప్రజా మనోవేదనలు, పెన్షన్లు, అణుశక్తి అంతరిక్ష శాఖల సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ మోడీ ప్రవచిత న్యూ ఇండియాకు మన అంతరిక్ష పరాక్రమంతో గుర్తింపు వచ్చిందని అన్నారు. ప్రపంచ దేశాల కూటమి సరసన భారత్కు అగ్రస్థానం దక్కిందని అన్నారు.

దుబాయ్‌లో జరగబోయే వరల్డ్ ఎగ్జిబిషన్ గురించి ప్రభుత్వ సీనియర్ అధికారులు, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఢ ఇండస్ట్రీ (ఫిక్కీ) సభ్యులు ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్‌కు వివరించారు. భారత అంతరిక్ష విజయాలను ప్రదర్శించడానికి ప్రత్యేకమైన ప్లాట్ను కేటాయించినట్టు తెలిపారు. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో), అంతరిక్ష శాఖల మంత్రి సింగ్ మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భారతదేశం సత్తా చూపి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చరిత్రను సృష్టించారని ప్రశంసించారు. ఆయన దీర్ఘదృష్టి, నైపుణ్యం, సామర్థ్యాల వల్ల దేశాన్ని స్వయంప్రతిపత్తిగా మార్చడానికి మార్గం సుగమం చేశాయని అన్నారు. అంతరిక్ష రంగంలో భారతదేశ సామర్థ్యాన్ని ప్రదర్శించడం ద్వారా, మనదేశ విజయగాథను వినిపించడం ద్వారా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు స్ఫూర్తిని ఇవ్వవచ్చని అన్నారు. వారి భవిష్యత్ అంతరిక్ష సాంకేతిక సంబంధిత ప్రాజెక్టులను విజయవంతం చేయడంపై సూచనలను కూడా అందించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మోడీ నేతృత్వంలోని ప్రపంచ కూటమిలో భారతదేశం ప్రధాన పాత్ర పోషిస్తున్నదని సింగ్ అన్నారు. అంతరిక్ష సామర్థ్యాలలో సాధించిన ఆధిపత్యం ద్వారా భారతదేశం పైకి ఎదగడం గర్వకారణమని వ్యాఖ్యానించారు. ఇస్రో చేపట్టిన చంద్రయాన్, మార్స్ మిషన్ , త్వరలో రాబోయే గగన్ యాన్ గురించి ప్రపంచమంతటా ఆసక్తి నెలకొందని చెప్పారు.

అంతరక్షి రంగం కోసం జాతీయ వనరులను సమర్థంగా ఉపయోగించుకోవడానికి భారత్ సప్లై, డిమాండ్ డిమాండ్ ఆధారిత మోడల్‌ను ఎంచుకుంటుందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో మనకు ఉన్న సత్తాను, నైపుణ్యాలను ఉపయోగించుకుంటుందని చెప్పారు. పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డి), అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అంతరిక్షంలో కొత్త సరిహద్దులు దాటడం, అంతరిక్ష అన్వేషణ, భవిష్యత్ తరం సామర్థ్యాన్ని ఆకర్షించడానికి మానవ అంతరిక్ష విమానం తయారీపై దృష్టి పెడుతుందని చెప్పారు. "అంతరిక్షరంగంలో ప్రైవేటు భాగస్వామ్యం కోసం ప్రధానమంత్రి తలుపులు తెరిచారు. ఆయన ధైర్యంగా తీసుకున్న నిర్ణయం వల్ల అంతరిక్ష మార్కెట్‌లో మనదేశం పోటీ పడగలుగుతుంది. అంతరిక్ష కార్యక్రమాల ప్రయోజనాలను పేదలకు చేరేలా చేస్తుంది.

మోడీ ప్రభుత్వ హయాంలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాలను గత ఏడు సంవత్సరాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం వివిధ రంగాలకు విస్తరించారు. ఇవి సాధారణ పౌరులకు జీవన సౌలభ్యాన్ని తీసుకువచ్చాయి. అంతరిక్ష, ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానాలను రైల్వేలు, రోడ్డు, బ్రిడ్జిల నిర్మాణం, వ్యవసాయ రంగం, హౌసింగ్, టెలి-మెడిసిన్, విపత్తు నిర్వహణలో వాడుతున్నారు. ఉపగ్రహాల వల్ల ఖచ్చితమైన వాతావరణ సూచనలు అందుతున్నాయి"అని సింగ్ వివరించారు.

ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతదేశం ఇప్పటికే యాక్ట్ ఈస్ట్ ప్రయాణాన్ని ప్రారంభించినందున, నార్త్ ఈస్ట్ పెవిలియన్ ను కూడా ప్రపంచానికి చూపిస్తామని ఎన్ఈఆర్ డెవెలప్మెంట్ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ ప్రభుత్వం వెదురు రంగానికి ఇచ్చిన ప్రోత్సాహం వల్ల ప్రపంచం ఆకుపచ్చగా మారుతుందని ఆయన అన్నారు. అపార అవకాశాలకు భారతదేశం నెలవు అనే విషయాన్ని ఈ ఎగ్జిబిషన్ ద్వారా వివరిస్తామని తెలిపారు. అంతరిక్షంతోపాటు ఫార్మా, రత్నాలు, ఆభరణాలు, స్టార్టప్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్, పురాతన వారసత్వ, సంస్కృతి వంటి రంగాలలో నాయకత్వ పాత్రను ప్రపంచానికి చూపిస్తామని అన్నారు.

దుబాయ్‌లో వరల్డ్ ఎగ్జిబిషన్ 2021 అక్టోబర్ 1 నుండి 2022 మార్చి 31 వరకు జరుగుతుంది. భారతదేశ 75 వ స్వాతంత్ర్య వేడుకలతో సమానంగా వీటిని నిర్వహిస్తారు. ఈ ఎగ్జిబిషన్లో 192 దేశాలు పాల్గొంటాయి. "కనెక్ట్ మైండ్స్, క్రియేటింగ్ ది ఫ్యూచర్" పేరుతో స్పేస్ టెక్నాలజీతో సహా 11 థీమ్‌లను భారత్ ప్రదర్శిస్తుంది

# స్వచ్ఛమైన వాతావరణం మరియు సమగ్ర, స్థిరమైన అభివృద్ధి అనేది భారతదేశానికి ప్రాధాన్యత ఎజెండా-శ్రీ పియూష్ గోయల్

న్యూఢిల్లీ, జూన్ 15:రైల్వే, వాణిజ్యం ఢ పరిశ్రమ, వినియోగదారుల వ్యవహారాలు మరియు ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి శ్రీ పియూష్ గోయల్ ఈ రోజు మాట్లాడుతూ" భారతదేశ తలసరి సిఓ2 ఉద్గారాలు పెద్ద ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే అత్యల్పంగా ఉన్నాయని, అయినప్పటికీ భారతదేశంలో తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. మరియు 2030 నాటికి 450 గిగావాట్ల ప్రతిష్ఠాత్మక పునరుత్పాదక ఇంధన లక్ష్యం ఐక్యరాజ్యసమితి 2030 అజెండా ఆన్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ మరియు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ పట్ల మా నిబద్ధతను చూపిస్తుంది. యుఎన్ ట్రేడ్ ఫోరం 2021 లో మాట్లాడుతూ మనమందరం చాలా ఆందోళన చెందుతున్నామనడంలో సందేహం లేదని అన్నారు. మా వాతావరణ లక్ష్యాలను సాధించడానికి కొవిడ్ అనంతర ప్రపంచంలో పునరుద్ధరించిన ఉత్సాహంతో మేము పని చేస్తాము. వాతావరణ న్యాయం పరిరక్షించబడాలని మరియు అభివృద్ధి చెందిన దేశాలు వారి వినియోగ విధానాన్ని పునఃపరిశీలించి స్థిరమైన జీవనశైలిపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.

స్వచ్ఛమైన ఇంధనం, ఇంధన సామర్థ్యం, అటవీ నిర్మూలన మరియు జీవ వైవిధ్యంపై భారత్ చాలా సాహసోపేతమైన చర్యలు తీసుకుందని అందుకే ఎన్‌డిసిలు (జాతీయంగా నిర్ణయించిన విధానాలు) 2-డిగ్రీల సెల్సియస్ అనుకూలంగా ఉన్న కొద్ది దేశాలలో భారతదేశం ఉందని మంత్రి అన్నారు. "అంతర్జాతీయ సౌర కూటమి మరియు విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమి వంటి ప్రపంచ కార్యక్రమాలను కూడా మేము ప్రోత్సహించాము" అని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య విధానం మరింత సమగ్ర వృద్ధి కోసం చూడాలని శ్రీగోయల్ అన్నారు. పరిశుభ్రమైన వాతావరణం మరియు సమగ్ర అభివృద్ధి అనేది స్థిరమైనది. ఇది భారతదేశానికి ప్రాధాన్యత ఎజెండా అని ఆయన అన్నారు. పర్యావరణం మరియు సుస్థిరతకు సంబంధించిన చర్యలు వాణిజ్యంతో ముడిపడి ఉండకూడదని భారతదేశం యొక్క దీర్ఘకాల విధానం అని మంత్రి అన్నారు.

వాతావరణ మార్పులపై తమ హామీలను నెరవేర్చడానికి ప్రపంచాన్ని ఒకచోట చేర్చడంపై యుఎన్ ఢ యుఎన్ఎఫ్‌సిసి దృష్టి పెట్టాలని శ్రీ గోయల్ అన్నారు. వాతావరణ మార్పులకు సంబంధించిన అంశాలను యుఎన్ఎఫ్‌సిసి ఫ్రేమ్‌వర్క్ మరియు పారిస్ ఒప్పందం కింద చర్చించాల్సిన అవసరం ఉంది. అయితే వాణిజ్య చర్చలలో భాగంగా కాదు. ఈ లక్ష్యాలను సాధించడానికి వాణిజ్య ఒప్పందాలు మొదటి ఉత్తమ ఎంపిక కాదు అని చెప్పారు.

శ్రీ గోయల్ పరిశుభ్రమైన వాతావరణం కోసం తీసుకున్న చర్యలను వివరిస్తూ " గత 7 సంవత్సరాలుగా మేము భారతదేశంలో 100% విద్యుత్ కనెక్షన్లు, 100% మరుగుదొడ్లు , 100% ఆర్థిక చేరిక మరియు 100% జనాభాకు వంట గ్యాస్ అందించడంపైదృష్టి సారించాము. 2030 నాటికి భారత రైల్వే క్లీన్ ఎనర్జీతో నడుస్తుందని, 'నెట్ జీరో' రైల్వే అవుతుందని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నిన్న జి 7 దేశాలకు వివరించారని ఆయన అన్నారు. భారతదేశం చలనశీలతను చాలా తీవ్రంగా పరిగణిస్తోందని భవిష్యత్తులో చైతన్య సాధనంగా హైడ్రోజన్‌ను అభివృద్ధి చేయడంలో ఇతర దేశాలతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు.

ఆరోగ్య సంరక్షణపై భారీ పెట్టుబడి భారతదేశ లక్ష్యమని ఇది పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి ఢ మౌలిక సదుపాయాలపై కూడా దృష్టి సారిస్తోందని శ్రీ గోయల్ అన్నారు. టీకాలు మరియు ఔషధాల సమాన లభ్యతను నిర్ధారించడంలో భారతదేశం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. భారతదేశాన్ని తరచుగా ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ అని పిలుస్తారు. ప్రపంచానికి టీకాలు వేసే ఈ ప్రయత్నంలో మనకు ఒక ముఖ్యమైన అంశం కావాలనే సామర్థ్యం మరియు ఉద్దేశ్యం ఉందని ఆయన అన్నారు. " ప్రపంచంలోనే అతిపెద్ద ఉచిత ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్ ఉంది..దీని కింద భారతదేశంలో 500 మిలియన్ల మందికి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి పౌరుడికి 100% కవరేజీకి విస్తరించబోతున్నాం "అని ఆయన అన్నారు.

ప్రకృతి మనకు ముఖ్యమని దాన్ని రక్షించడం మన సమిష్టి బాధ్యత అని శ్రీ గోయల్ అన్నారు. అయినప్పటికీ అభివృద్ధి చెందిన దేశాల ఎజెండాకు మాత్రమే మేము ప్రాధాన్యత ఇవ్వలేము, కానీ వ్యవసాయ రాయితీలలో అసమానతలు వంటి దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను కూడా పరిష్కరించలేము అన్నారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం భారతదేశం చేస్తున్న ప్రయత్నాల గురించి మాట్లాడుతూ " కొవిడ్ మహమ్మారి సమయంలో 80 కోట్ల మంది భారతీయులకు భారతదేశం ఉచిత ఆహార ధాన్యాన్ని అందించిందని అన్నారు. "మా ప్రజా పంపిణీ కార్యక్రమాల కారణంగా ఆకలితో ఎవరూ చనిపోకుండా చూసుకోవడానికి ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలకు మేము అలాంటి సహాయాన్ని అందించగలుగుతున్నాము." అన్నారు.

ప్రపంచంలోని ఆర్థిక నిర్మాణాన్ని నిర్దేశించే ఐఎంఎఫ్ వంటి క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలు అభివృద్ధి చెందుతున్న మరియు తక్కువ అభివృద్ధి చెందిన దేశాలపై అన్యాయంగా కఠినంగా వ్యవహరించవని శ్రీ గోయల్ ఆశాభావం వ్యక్తం చేశారు. మరింత కరుణతో, ఉదారంగా మరియు సహాయంగా ఉండవలసిన సమయం ఇది అని ఆయన అన్నారు.

పర్యావరణ అనుకూల సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలకు సరసమైన ధరలకు అందుబాటులోకి తెచ్చే కార్యక్రమాలను అన్వేషించాలని మంత్రి ఉద్ఘాటించారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సరసమైన హరిత సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడం ద్వారా అభివృద్ధి చెందుతున్న దేశాలు ముందడుగు వేయాలి. మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలో తయారయ్యే స్వచ్ఛమైన /హరిత ఉత్పత్తులకు ప్రధాన మార్కెట్‌ను కూడా అందించాలని కోరారు.

# పల్లె ప్రగతి పెండింగ్ పనులు 19 లోపు పూర్తి చేయాలి




కుమ్రం భీం ఆసిఫాబాద్, జూన్ 15:: జిల్లాలో పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా పంచాయతీలలో చేపట్టిన పనులు ఈ నెల 19 లోపు పూర్తి చేయాలి. పంచాయతీ సెక్రటరీలు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్ లో మంగళవారం ఆసిఫాబాద్ డివిజన్ ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, కాగజ్ నగర్ డివిజన్ ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలతో పల్లె ప్రగతి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లె ప్రగతిలో భాగంగా పంచాయతీలలో చేపట్టిన నర్సరీలు, సగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికల్లో పెండింగ్ లో ఉన్న పనులు ఈ నెల 19 లోపు పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే మండలాల వారీగా గత ఆరు నెలల క్రితమే పంచాయతీ సెక్రటరీలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అయినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదన్నారు. జిల్లాలో కొన్ని పంచాయతీల్లో పల్లె ప్రగతి పనులు అధ్వానంగా ఉన్నాయని తీరు మార్చుకోకపోతే పంచాయతీ కార్యదర్శి లపై వేటు తప్పదని హెచ్చరించారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రితో పాటు, ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ సెక్రటరీలు పల్లె ప్రగతి పనుల పర్యవేక్షణకు జిల్లాకు వచ్చే అవకాశం ఉందని ప్రతి పంచాయతీ లో పనులు పూర్తి కావాలన్నారు.

# భారత్‌లో వ్యాక్సిన్ వేసుకున్న వ్యక్తి మృతి

న్యూఢిల్లీ, జూన్ 15:కరోనా వ్యాక్సిన్ వేసుకున్న తర్వాత ఓ వ్యక్తి భారత్‌లో తొలిసారి మరణించాడు. కరోనా వ్యాక్సిన్ దుష్ప్రభావాలపై అధ్యయనం చేస్తున్న ప్రభుత్వ ప్యానెల్.. ఇండియాలో వ్యాక్సిన్ తర్వాత తొలి మరణాన్ని ధృవీకరించింది. ఓ 68 ఏళ్ల వ్యక్తి వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత అనఫిలాక్సిస్‌తో చనిపోయినట్లు తేల్చింది. వ్యాక్సిన్ తర్వాత కలిగే తీవ్ర దుష్ప్రభావాలకు సంబంధించి నిపుణుల బృందం ఇచ్చిన రిపోర్ట్‌ను ఇండియా టుడే బయటపెడ్డింది. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత మరణించిన 31 మందిలో కలిగిన తీవ్ర దుష్ప్రభావాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది. అందులో ఒక వ్యక్తి మాత్రం అనఫిలాక్సిస్ వల్ల చనిపోయినట్లు తేల్చింది.

ఆ వ్యక్తి మార్చి 8న వ్యాక్సిన్ తీసుకున్నాడని కమిటీ రిపోర్ట్ చెప్పింది. వ్యాక్సినేషన్ తర్వాత కలిగే అనఫిలాక్సిస్ వల్ల చనిపోయిన తొలి వ్యక్తిగా కమిటీ తేల్చింది. అనఫిలాక్సిస్ అంటే ఒక తీవ్రమైన ఎలర్జీ. నిజానికి మరో ముగ్గురు కూడా వ్యాక్సిన్ వల్లే చనిపోయినా.. ప్రభుత్వం మాత్రం ఇదొక్క మరణాన్నే ధృవీకరించింది. వ్యాక్సిన్ సంబంధిత ఇలాంటి రియాక్షన్లు ముందుగా ఊహించినవే అని ప్యానెల్ చెప్పింది. మరో ఇద్దరు వ్యక్తులు కూడా వ్యాక్సిన్ తర్వాత అనఫిలాక్సిస్ బారిన పడినా.. వాళు చికిత్స తర్వాత కోలుకున్నారు.

# భారత్ బయోటెక్.. ముందు సీఐఎస్..ఎఫ్ భారీ భద్రత..

న్యూఢిల్లీ, జూన్ 15:కొవిడ్ - 19 వ్యాక్సిన్ కోవాగ్జిన్ తయారు చేస్తోన్న హైదరాబాద్ లోని భారత్ బయోటెక్? సంస్థకి భారీగా భద్రత పెంచారు. కేంద్రం నిర్ణయం మేరకు ఇవాల్టి నుంచి హైదరాబాద్ శామీర్ పేట్ లో ఉన్న భారత్? బయోటెక్? ప్లాంట్ కు సీఐఎస్?ఎఫ్ భద్రతా చర్యలు చూస్తున్నారు. శామీర్?పేటలోని జీనోమ్ వ్యాలీలో ఉన్న సంస్థ కార్యాలయాన్ని, ప్లాంట్‌ను పారా మిలిటరీ ఫోర్స్‌కు చెందిన 64 మంది కమాండోలు నిరంతరం భద్రతను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఉగ్రవాదులు ముప్పు నేపథ్యంలో కొవిడ్ వ్యాక్సిన్ తయారు చేస్తున్న భారత్ బయోటెక్? కి భద్రత కల్పించాలని కేంద్రం నిర్ణయించిన మేరకు నేటి నుంచి పహారా షురూ అయింది.

# ఏపీలో ఇకపై ఇంగ్లీష్ మీడియంలోనే డిగ్రీ కోర్సులు

అమరావతి, జూన్ 15:ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఏపీలో పాఠశాల దశ నుంచి ఇంగ్లీష్ మీడియం ఉండాలని పట్టుదలతో ఉన్న సీఎం జగన్ ఆ దిశగా వడి వడిగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 2021?22 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీ కోర్సులన్నీ ఇకపై ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ కోర్సుల్లో ఇంగ్లీష్ బోధనపై ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం జగన్ ఆదేశాలతో ఇంగ్లీష్ మాధ్యమాన్ని అమల్లోకి తెస్తున్నట్టు వెల్లడించింది. 2021-22 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అన్ని ప్రైవేటు ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ కాలేజీలు తెలుగు మీడియం కోర్సులను ఇంగ్లీష్ మీడియంలోకి మార్చుకోవాలని ఉన్నత విద్యా మండలి సూచన చేసిం

# ఏపీలో పెట్రో కాంప్లెక్స్ ఏర్పాటు.. ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ కానున్న ఏపీ మంత్రి

అమరావతి, జూన్ 15:ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఢిల్లీకి పయనమవుతున్నారు. కాకినాడ సెజ్ లో పెట్రో కాంప్లెక్స్ ఏర్పాటు పైన చర్చించడం కోసం మంత్రి మేకపాటి ఢిల్లీ వెళ్తున్నారు. ఇందుకోసం మంగళవారం సాయంత్రం బయలుదేరి రాత్రి ఢిల్లీకి చేరన్నారు. ఇటీవల సీఎం జగన్ ఢిల్లీ పర్యటనతో కేంద్ర ప్రభుత్వంలో మెట్రో కాంప్లెక్స్ ఏర్పాటు విషయంలో కదలిక వచ్చింది. బుధవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి మేకపాటి గౌతమరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్, పరిశ్రమలు, పెట్టుబడుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులతో కూడిన ప్రత్యేక బృందం కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో మెట్రో కాంప్లెక్స్ ఏర్పాటుపై సమావేశం కానుంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న మేరకు కాకినాడ సెజ్లో పెట్రో కాంప్లెక్స్ స్థాపనకై ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన అనంతరం కీలక అడుగుపడింది. ఇందుకు సంబంధించి ముఖ్యమైన సమావేశాన్ని కేంద్రం బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేయనుంది. ఈ సమావేశంలో పూర్తి వివరాలతో కూడిన ప్రజెంటేషన్ ను కేంద్ర మంత్రికి రాష్ట్ర అధికారులు వివరించనున్నారు.

# దళాల ఉపసంహారణ ఒప్పందంతో మేలు జరగలేదు: సోనియా గాంధీ

న్యూఢిల్లీ, జూన్ 15: గల్వాన్ ఘర్షణకు ఏడాది పూర్తి అయ్యింది. గత ఏడాది చైనా సైనికులు చేసిన ఆకస్మిక దాడిలో 20 మంది భారత జవాన్లు వీరమరణం పొందిన రోజు ఇది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తీరును కాంగ్రెస్ పార్టీ తప్పుపట్టింది. ఏడాది కాలం ముగిసినా.. చైనా ఇంకా భారతీయ భూభాగాన్ని ఆక్రమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. 20 మంది అమర జవాన్ల కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం నుంచి బదులు కోసం ఎదురుచూస్తున్నాయని, ప్రధాని మోదీ వరుసగా అబద్ధాలు చెబుతున్నట్లు ఇవాళ కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ ఆరోపించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను సగర్వంగా స్మరిస్తున్నామని సోనియా అన్నారు. అయితే దాడి ఘటనకు సంబంధించిన వివరాలను ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఏప్రిల్ 2020 కన్నా ముందు ఉన్న పరిస్థితిని నెలకొల్పేందుకు ఎటువంటి ప్రయత్నాలు చేపట్టారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరినట్లు సోనియా వెల్లడించారు. చైనాతో జరిగిన దళాల ఉపసంహరణ ఒప్పందం వల్ల భారత్‌కు మేలు జరగలేదని ఆమె విమర్శించారు.

# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌పై దర్యాప్తు వేగవంతం : సీసీఐ

న్యూఢిల్లీ, జూన్ 15:ఈ-కామర్స్ ఫ్లాట్‌ఫామ్‌లో వ్యాపారం నిర్వహిస్తున్న అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థలపై దర్యాప్తును వేగవంతం చేయనున్నట్లు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా పేర్కొన్నది. మార్కెట్‌లో పోటీతత్వాన్ని అణగదొక్కేందుకు.. ఎంపిక చేసిన అమ్మకందారులను మాత్రమే ఈ రెండు సంస్థలు ప్రమోట్ చేశాయని, వారికి మాత్రమే భారీ డిస్కౌంట్లు ఇస్తున్నట్లు టెకీ సంస్థలపై ఆరోపణలు ఉన్నాయి. ఆ ఫిర్యాదులపై జనవరిలోనే అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థలపై సీసీఐ విచారణ ప్రారంభించింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్త ఐటీ చట్టాలను తీసుకురావడంతో మళ్లీ ఆ విచారణను వేగవంతం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొత్త ఐటీ రూల్స్‌ను ఫేస్‌బుక్, ట్విట్టర్ సంస్థలు వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. కానీ ఆన్‌లైన్ మార్కెట్‌లో అక్రమాలకు పాల్పడుతున్నట్లు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌పై గతంలో ఫిర్యాదు అందాయి.

ఆ ఫిర్యాదుల ఆధారంగా సీసీఐ దర్యాప్తు ప్రారంభించింది. అయితే రెండు సంస్థలు కోర్టులను ఆశ్రయించడంతో .. గత ఏడాది నుంచి విచారణ నిలిచిపోయింది. కోర్టు అనుమతి ఇవ్వడంతో మళ్లీ విచారణను చేపట్టనున్నారు. వీలైనంత త్వరగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుంచి సమాచారాన్ని సేకరించనున్నట్లు సీసీఐ పేర్కొన్నది. పెద్ద పెద్ద టెక్నాలజీ కంపెనీలపై ఉన్న కేసుల విచారణను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లు ఇటీవల సీసీఐ వెల్లడించింది. కేసుల పరిష్కారం కోసం అదనపు ఆఫీసర్లను రిక్రూట్ చేయనున్నారు. డిజిటల్ సంస్థలపై ఉన్నకేసులను సీసీఐ పరిశీలిస్తున్నదని, ఈ సమస్యల పరిష్కారం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ, స్టార్టప్స్‌పై ప్రభావం ఉంటుందని ఓ అధికారి అన్నారు.

# రోగులను తాకకుండా వారి ఆరోగ్య స్థితిని అంచనా వేసే మానిటర్

న్యూఢిల్లీ, జూన్ 15:రోగులను తాకకుండానే వారి ఆరోగ్య పరిస్థితిని తెలియజేసే మానిటర్ ను బయో టెక్నాలజీ శాఖ దాని అనుబంధ ప్రభుత్వ రంగ సంస్థ బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బిరాక్) సమకూర్చిన నిధులతో ఏర్పాటైన అంకుర సంస్థ 'డోజీ' అభివృద్ధి చేసింది. ఇప్పటికే సంస్థ అభివృద్ధి చేసిన మానిటర్ వ్యవస్థ దేశంలోని 35 జిల్లాలలోని 4,000 ఆసుపత్రుల్లో ఏర్పాటయింది. ఈ వ్యవస్థతో ఈ ఆసుపత్రుల్లోని సాధారణ పడకలు ఐసీయూ పడకలుగా రోగులకు అందుబాటులోకి వచ్చాయి. ' డోజీ' రూపొందించిన వ్యవస్థతో దేశవ్యాపితంగా 30,000 రోగులకు ప్రయోజనం కలిగింది. దీనితోపాటు 65,000 నాసింగ్ పని గంటలు ఆదా అయ్యాయి. రోగి ఆరోగ్య పరిస్థితిని ముందుగానే గుర్తించడం వల్ల 750 మందిని చికిత్స కోసం ఐసీయూ కి తరలించడానికి అవకాశం కలిగింది.

"డోజీ' అభివృద్ధి చేసిన మోనిటరింగ్ వ్యవస్థవల్ల ఆసుపత్రుల్లో వుండే సాధారణ పడకను ఐసీయూ పడకగా సులువుగా మార్చడానికి వీలవుతుంది.'డోజీ' రూపొందించిన పరికరాన్ని రోగి పరుపు కింద అమరుస్తారు. ఇది బల్లిస్టోకార్డియోగ్రఫీ విధానాన్ని ఉపయోగిస్తూ రోగి గుండె కొట్టుకోవడం మరియు శ్వాసక్రియ తీసుకోవడం వల్ల వెలువడే తరంగాలను వుపయోగించి పనితీరును అంచనా వేస్తుంది. కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తూ ఈ వ్యవస్థ తానూ సేకరించిన సమాచారాన్ని గుండె కొట్టుకుంటున్న వేగం, శ్వాస తీసుకుంటున్న పద్ధతి, రక్తపోటు సంకేతాలను వెలువరిస్తుంది. ఈ పరికరం ద్వారా లభిస్తున్న సంకేతాలు 98.4%వరకు ఖచ్చితంగా ఉంటున్నాయని పరీక్షల్లో వెల్లడయ్యింది. అనుబంధ పరికరాలను ఉపయోగిస్తూ ఈ పరికరం ఆక్సిజన్ స్థాయి, ఈసీజీ లను కూడా నమోదు చేస్తుంది. ఈ సమాచారాన్ని యాప్ ద్వారా స్మార్ట్ వుహన్ లో కూడా పొందడానికి అవకాశం ఉంటుంది.

ముందుగానే హెచ్చరికలను జారీచేసే సౌకర్యాన్ని కూడా డోజీలో అమర్చారు. దీనితో నర్సింగ్ సిబ్బందిపై పని ఒత్తిడి తగ్గడమే కాకుండా ముందుగానే డాక్టర్లు అప్రమత్తం అవడానికి వీలవుతుంది. రోగులకు తక్షణం వైద్య సౌకర్యం అందుతుంది. వైర్లు, ఎలక్ట్రోడ్ల వల్ల రోగికి అసౌకర్యంగా లేకుండా 'డోజీ'ని ఏర్పాటుచేస్తారు. దీనితో రోగికి మరింత మెరుగైన వైద్యసేవలను అందించడానికి వీలవుతుంది.

ప్రతి వ్యక్తికి మెరుగైన వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో 'డోజీ' సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే అంశంపై దృష్టిసారించి పనిచేస్తోంది. 50,000 సాధారణ పడకలను ఐసీయూ పడకలుగా మార్చడానికి అవసరమైన సహకారాన్ని అందించాలని సంస్థ నిర్ణయించింది. జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి సిఎస్ఆర్ నిధులనుసమీకరించాలని సంస్థ భావిస్తోంది. దీనివల్ల కోవిడ్-19 లాంటి పరిస్థితుల్లో రోగులకు అత్యవసర వైద్యాన్ని అందించి దేశ ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకుని రావడానికి అవకాశం కలుగుతుంది.

బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బిరాక్) ని బయోటెక్నాలజీ (డిబిటి) లాభాపేక్షలేని విభాగం 8, షెడ్యూల్ బిగా నెలకొల్పింది. దేశాభివృద్ధికి దోహదపడే బయోటెక్నాలజీ రంగంలో వ్యూహాత్మక పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలను బిరాక్ ప్రోత్సహిస్తోంది.

# దేశంలోని వివిధ జిల్లాల్లో 850 ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన - డి.ఆర్.డి.ఓ. కార్యదర్శి

న్యూఢిల్లీ, జూన్ 15:కోవిడ్-19 మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడటానికి వీలుగా, దేశ అవసరాలను తీర్చడానికి, "పి.ఎం. కేర్స్ నిధి" తో, దేశంలోని వివిధ జిల్లాల్లో మొత్తం 850 ఆక్సిజన్ ప్లాంట్ల ను ఏర్పాటు చేయనున్నట్లు, శాస్త్ర, సాంకేతిక శాఖ (డి.ఎ.ఎస్.టి) నిర్వహిస్తున్న ఆజీదీ కా అమ్రిత్ మహోత్సవ్ ప్రసంగాల పరంపరలో భాగంగా, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఓ) కార్యదర్శి డాక్టర్ సి. సతీష్ రెడ్డి, మాట్లాడుతూ, తెలియజేశారు.

అవసరం వచ్చినప్పుడు అన్ని రకాలుగా సహాయం అందించడానికి డి.ఆర్.డి.ఓ. సిద్ధంగా ఉందని, ఆయన చెప్పారు. ప్రజలకు సహాయపడటానికి, కోవిడ్-19 రెండవ దశలో, డి.ఆర్.డి.ఓ. ఏర్పాటు చేసిన, మరిన్ని ఎగిరే ఆసుపత్రులు సిద్ధంగా ఉన్నాయని కూడా ఆయన తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ, "మేము చాలా నగరాల్లో కోవిడ్-19 కు ప్రత్యేకమైన తాత్కాలిక ఆసుపత్రులను ఏర్పాటు చేసాము. ఇవి మాడ్యులర్ ఆసుపత్రులు, వీటిని ఎగిరే ఆసుపత్రులు గా వ్యవహరిస్తున్నాము. వైరస్ బయటకు వ్యాప్తి చెందని విధంగా ఈ ఆసుపత్రులను తయారు చేయడం జరిగింది. ఒక వేళ, మూడవ దశ వచ్చే అవకాశం ఉంటే, అందుకు అవసరమైన సౌకర్యాలు అన్ని ఆసుపత్రుల్లో ఉన్నాయి. ప్రభుత్వం ఈ అంశాలపై వివిధ భాగస్వాములతో చర్చిస్తోంది", అని వివరించారు.

అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, డి.ఆర్.డి.ఓ. రక్షణ రంగంలో, ప్రధానంగా చేస్తున్న పరిశోధనల గురించి ఆయన ఈ సందర్భంగా, వివరిస్తూ, అంతర్జాతీయ స్థాయికి సరిపోయేలా తక్కువ ఖర్చుతో ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే అధిక-నాణ్యతతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం పై కూడా దృష్టి పెడుతున్నట్లు పేర్కొన్నారు.

సైన్స్ ఌ టెక్నాలజీ కమ్యూనికేషన్ జాతీయ మండలి మరియు విజ్ఞాన్ ప్రసార్ సంయుక్తంగా ఆన్-లైన్ ద్వారా నిర్వహిస్తున్న న్యూ ఇండియాఏ75 అనే ప్రసంగాల పరంపర కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి ప్రసంగించారు.

మహమ్మారిపై పోరాడటానికి కేంద్ర ప్రభుత్వం మరియు డి.ఎస్.టి. చేపట్టిన వివిధ చర్యల గురించి, అదేవిధంగా, టీకాల ను ఎలా సురక్షితంగా ఉంచాలి, వాటిని దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతానికీ ఏవిధంగా చేర్చాలీ అనే విషయాల గురించి, డి.ఎస్.టి. కార్యదర్శి ప్రొఫెసర్ అశుతోష్ శర్మ తెలియజేశారు. మహమ్మారిని ఎదుర్కోవడంలో కృత్రిమ మేధస్సు (ఏ.ఐ) ఎక్కువ పాత్ర పోషించగల మార్గాల గురించి కూడా ఆయన మాట్లాడారు.

"దేశంలోని ప్రతి మారుమూల ప్రాంతానికీ, టీకాలను రవాణా చేయడానికీ, నిల్వ చేయడానికి వీలుగా అనువైన సాంకేతికతలు అభివృద్ధి చేయబడ్డాయి. భారతీయ పరిస్థితులకు అనుగుణంగా టీకాలను నిల్వ చేయడానికి కొత్త మార్గాలు అభివృద్ధి చేయబడ్డాయి. భవిష్యత్తులో సాంకేతికతల కలయిక కీలకం. వ్యాధి నిర్ధారణ, టెలిమెడిసిన్ రంగాలలో కృత్రిమ మేధస్సు గొప్ప పాత్ర పోషించనుంది. దూర ప్రాంతాల నుండి పర్యవేక్షణ, వ్యాధి నిర్ధారణ తో పాటు, మహమ్మారిని ఎదుర్కోడానికి తగిన నిర్ణయం తీసుకోవడంలో కూడా దీనికి అత్యంత ప్రాముఖ్యత ఉంటుంది." అని ప్రొఫెసర్ శర్మ ఈ సందర్భంగా తెలియజేశారు.

50 సంవత్సరాల డి.ఎస్.టి. సుదీర్ఘ ప్రయాణం గురించి, ఆయన వివరిస్తూ, సాంకేతిక పరిజ్ఞానం పునాదిగా, దేశ ప్రగతి, అభివృద్ధి కోసం యువ ప్రతిభకు సహకారం అందించి, ప్రోత్సహించి, పొందించడానికి, డి.ఎస్.టి. ని ఒక నర్సరీ గా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# రైతు బాంధవునికి క్షీరాభిషేకం

హైదరాబాద్ , జూన్ 15:ఎట్టుబడి సాయంగా అందించే రైతు బంధు డబ్బులు నేటి నుంచి రైతుల ఖాతాల్లో జమకానుండటంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నారు. సంగారెడ్డి నియోజకవర్గానికి సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్తో సాగునీరు అందించే పనులకు శ్రీకారం చుట్టడంతోపాటు రైతు బంధు డబ్బులు విడుదల చేయడంతో రైతులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యేక్ చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

వానాకాలం పంట పెట్టుబడి కోసం ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా నేటి నుంచి రైతులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేటలోని రైతు వేదిక వద్ద పాలాభిషేకం చేశారు. అదేవిధంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్, వరంగల్ గ్రామీణ జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు, రైతుబంధు ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం రైతులకు వానాకాలం పంటకు సంబంధించి రైతుబంధు నగదు రైతుల ఖాతాల్లో జమ చేయనుండటంతో ధరూర్ మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలభిషేకం చేశారు.

# 2021-22 సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్కు కేంద్రం రూ .3,183 కోట్లు కేటాయించింది



హైదరాబాద్ , జూన్ 15:ప్రతి ఇంటికి స్వచ్ఛమైన పంపు నీటిని అందించాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ లక్ష్యం మేరకు కేంద్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరంలో జల్ జీవన్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్కు నిధుల మంజూరును 3,182.88 కోట్లకు పెంచింది. ఇది 2020-21 లో రూ .790.48 కోట్లుగా ఉంది. కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ ఈ కేటాయింపును నాలుగు రెట్లకు పెంచడంతో పాటు 2024 నాటికి ప్రతి గ్రామీణ ఆవాసానికి కుళాయి నీటి సరఫరా చేయడానికి రాష్ట్రానికి పూర్తి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.

2019లో కార్యక్రమం ప్రారంభంలో దేశంలోని మొత్తం 19.20 కోట్ల గ్రామీణ గృహాలలో కేవలం 3.23 కోట్లు (17%) మాత్రమే కుళాయి నీటి సరఫరా కలిగి ఉన్నాయి. గత 21 నెలల్లో కోవిడ్ -19 మహమ్మారి మరియు లాక్డౌన్ అవాంతరాలు ఉన్నప్పటికీ జల్ జీవన్ మిషన్ వేగంగా అమలు చేయబడింది. తద్వారా 4.29 కోట్ల గృహాలకు పైప్ కనెక్షన్లు అందించబడ్డాయి. కవరేజ్ 22% పెరగడంతో ప్రస్తుతం దేశవ్యాప్తంగా 7.52 కోట్ల (39.22%) గ్రామీణ కుటుంబాలు పంపు నీటి సరఫరాను కలిగి ఉన్నాయి. గోవా, తెలంగాణ, అండమాన్ ఌ నికోబార్ దీవులు మరియు పుదుచ్చేరి గ్రామీణ ప్రాంతాలు 100% కనెక్షన్ సాధించి, 'హర్ ఘర్ జల్' గా మారాయి. 'సబ్కాసాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వస్' అనే ప్రధానమంత్రి లక్ష్యాన్ని అనుసరించి కార్యక్రమం అమలవుతోంది. ఈ మిషన్ యొక్క నినాదం ఏమిటంటే, 'ఏ ఒక్కరూ మిగిలిపోకూడదు' మరియు గ్రామంలోని ప్రతి ఇంటికి పంపు నీటి కనెక్షన్ అందించాలి. ప్రస్తుతం దేశంలోని 62 జిల్లాల్లో మరియు 92 వేలకు పైగా గ్రామాలలో ప్రతి ఇంటికి పంపు నీటి సరఫరా ఉంది.

ఆంధ్రప్రదేశ్లో 18,650 గ్రామాల్లోని మొత్తం 95.66 లక్షల గృహాల్లో 46.89 లక్షల గృహాలకు (49.02%) కుళాయి నీటి కనెక్షన్లు అందించబడ్డాయి. 15 ఆగస్టు 2019 న జల్ జీవన్ మిషన్ ప్రారంభించిన సమయంలో రాష్ట్రంలో 30.74 లక్షల (32.14%) గృహాలకు పంపు నీటి సరఫరా ఉంది. 21 నెలల్లో రాష్ట్రంలో 16.14 లక్షల (16.88%) గృహాలకు పంపు నీటి కనెక్షన్లు అందించబడ్డాయి. ఇది జాతీయ పెరుగుదల 22% కంటే తక్కువ. ఆంధ్రప్రదేశ్లో మిగిలిన 48.77 లక్షల గృహాలకు 'హర్ ఘర్ జల్' కావడానికి నీటి కనెక్షన్లను అందించాలి. ఆ లక్ష్యాన్ని అందుకోవడానికి రాష్ట్రం కార్యక్రమ అమలును వేగవంతం చేయాలి. ప్రతి గ్రామీణ గృహానికి పంపు నీటి సరఫరాను సాధించడానికి 2021-22లో 32.47 లక్షల గృహాలకు, 2022-23లో 12.28 లక్షల కుళాయి నీటి కనెక్షన్లను, 2023-24లో 6 లక్షల కుళాయి నీటి కనెక్షన్లను అందించాలని రాష్ట్రంలో ప్రణాళికలు సిద్ధం చేసింది.

2020-21 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ 12.97 లక్షల పంపు నీటి కనెక్షన్లను మాత్రమే అందించగలదు. రాష్ట్రంలోని 874 గ్రామాల్లో పంపు నీటి కనెక్షన్ను అందించే నీటి సరఫరా పనులు ఇంకా ప్రారంభం కాలేదు. 2020-21 చివరి త్రైమాసికంలో రాష్ట్రంలో కార్యక్రమ అమలు వేగం నెలకు 2.92 లక్షల పంపు నీటి కనెక్షన్లు. ఇది ప్రస్తుత సంవత్సరం ఏప్రిల్ మరియు మే నెలల్లో నెలకు సుమారు 74,379 కుళాయి నీటి కనెక్షన్లకు పడిపోయింది. 2021-22లో నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్రం నెలకు సుమారు 4 లక్షల పంపు నీటి కనెక్షన్ను అందించాల్సి ఉంది. కార్యక్రమ అమలును వేగవంతం చేయడానికి రాష్ట్రం మరింత కృషి చేయాలంటూ కేంద్ర జల్ శక్తి మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి లేఖ రాశారు. అన్ని గ్రామాలలో ట్యాప్ కనెక్షన్లు అందించే పనిని ప్రారంభించాలని స్పష్టం చేశారు. తద్వారా రాష్ట్రం 2024 మార్చి నాటికి ప్రతి ఇంటికి పంపు నీటి సరఫరాను అందిస్తుంది.

2020-21లో రాష్ట్రానికి రూ .790.48 కోట్ల సెంట్రల్ గ్రాంట్ లభించింది. అందులో కేవలం రూ .297.62 కోట్లు మాత్రమే రాష్ట్రం వినియోగించింది. ఆ విధంగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పంపు నీటి సరఫరా కోసం ఉద్దేశించిన రూ .492.86 కోట్లు రాష్ట్రానికి అప్పగించారు. ఈ సంవత్సరం కేంద్ర కేటాయింపులో నాలుగు రెట్లు (రూ .3,182.88 కోట్లు), ప్రారంభ బ్యాలెన్స్ రూ. 146.65 కోట్లు, గత సంవత్సరంలో రాష్ట్ర వాటాలో రూ .242.91 కోట్లు మరియు ప్రస్తుత సంవత్సరానికి సరిపోయే రాష్ట్ర వాటా, జల్ జీవన్ మిషన్- హర్ ఘర్ జల్ అమలు కోసం రాష్ట్రానికి రూ .6,805.71 కోట్ల నిధి ఉంది. అలాగే నిధుల లభ్యత అడ్డంకి కాదు. కేంద్ర మంజూరును పూర్తిగా పొందటానికి మరియు కార్యక్రమాన్ని మరింత వేగంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన పనితీరును అందించాలని కేంద్ర మంత్రి కోరారు.

2021-22లో గ్రామీణ స్థానిక సంస్థలు / పిఆర్ఐలకు నీరు మరియు పారిశుద్ధ్యం కోసం 15 వ ఎఫ్సి టైడ్ గ్రాంట్గా రూ .1,164 కోట్లు ఆంధ్రప్రదేశ్కు కేటాయించబడ్డాయి. రాబోయే ఐదేళ్లకు అంటే 2025-26 వరకు రూ .6,138 కోట్ల నిధుల హామీ ఉంది. ఆంధ్రాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ భారీ పెట్టుబడి ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేస్తుంది. మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా పెంచుతుంది. ఇది గ్రామాల్లో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.

దేశంలోని పాఠశాలలు, ఆశ్రమాలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు సురక్షితమైన పంపు నీటిని అందించడానికి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 100 రోజుల కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిని కేంద్ర మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెఖావత్ 2020 అక్టోబర్ 2 న ప్రారంభించారు. ఫలితంగా, ఆంధ్రప్రదేశ్, హర్యానా, హిమాచల్ప్రదేశ్, పంజాబ్, గుజరాత్, గోవా, తమిళనాడు, తెలంగాణ, అండమాన్ ఌ నికోబార్ దీవులలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు మరియు గ్రామ పంచాయతీ భవనాలలో పంపు నీటి సరఫరా ఏర్పాటయింది.

జల్ జీవన్ మిషన్ కింద నీటి కొరత ఉన్న ప్రాంతాలు, నాణ్యత ప్రభావిత గ్రామాలు, ఆశాజనక జిల్లాలు, ఎస్సీ / ఎస్టీ మెజారిటీ గ్రామాలు మరియు సాన్సాద్ ఆదర్శ్ గ్రామ యోజన (సాగి) గ్రామాలకు రాష్ట్రం ప్రాధాన్యత ఇవ్వాలి.

నీటి నాణ్యత పర్యవేక్షణ మరియు తనిఖీ కార్యకలాపాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. దీని కోసం అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, స్వయం సహాయక బృందాల సభ్యులు, పిఆర్ఐ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు మొదలైనవారు; ఫీల్డ్ టెస్ట్ కిట్స్ (ఎఫ్టికె) ఉపయోగించి కలుషిత నీటిని గుర్తించేందుకు నీటి వనరులు మరియు డెలివరీ పాయింట్ల వద్ద నీటి నమూనాలను పరీక్షించడానికి వీలుగా శిక్షణ పొందుతున్నారు. రాష్ట్రం దాని నీటి పరీక్ష ప్రయోగశాలలను అప్గ్రేడ్ చేయాలి మరియు వాటి ఎన్ఎబిఎల్ అక్రెడిటేషన్ను పొందాలి. మొత్తం 107 ప్రయోగశాలలలో ఆంధ్రప్రదేశ్లో 5 ల్యాబ్లు మాత్రమే ఎన్ఎబిఎల్ గుర్తింపు పొందాయి.

జల్ జీవన్ మిషన్ అనేది ప్రణాళిక నుండి అమలు, నిర్వహణ, ఆపరేషన్ మరియు నిర్వహణ వరకు సమాజం కీలక పాత్ర పోషిస్తున్న 'బాటమ్ అప్' విధానం. దీనిని సాధించడానికి విలేజ్ వాటర్ ఌ శానిటేషన్ కమిటీ (విడబ్ల్యుఎస్సి) / పాని సమితిని బలోపేతం చేయడం, రాబోయే ఐదేళ్ళకు గ్రామ కార్యాచరణ ప్రణాళికను అభివృద్ధి చేయడం, గ్రామ సంఘాలను హ్యాండ్హోల్డ్ చేయడానికి మరియు మద్దతు ఇవ్వడానికి రాష్ట్ర ఏజెన్సీలను (ఐఎస్ఐ) అమలు చేయడం వంటి సహాయక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి.తద్వారా ప్రజలలో అవగాహన పెరుగుతుంది. 2021-22 సంవత్సరంలో 18 ఎన్జీఓలను అమలు చేసే రాష్ట్ర ఏజెన్సీలుగా (ఐఎస్ఐ) నిమగ్నం చేయాలని రాష్ట్రం యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్లో పెద్ద సంఖ్యలో గ్రామాలను పరిశీలిస్తే లక్ష మంది గ్రామీణ ప్రజల సామర్థ్యం పెంపు కోసం రాష్ట్రం ఎక్కువ స్వచ్ఛంద సంస్థలను నిమగ్నం చేయాలి. ప్రతి ఇంటికి నీటి సరఫరా కోసం నీటి సరఫరా మౌలిక సదుపాయాల యొక్క దీర్ఘకాలిక స్థిరత్వం మరియు ఆపరేషన్ మరియు నిర్వహణను నిర్ధారించడంలో ఇటువంటి హ్యాండ్హోల్డింగ్ మరియు సామర్థ్యం పెంపొందించడం కీలక పాత్ర పోషిస్తుంది.

రాష్ట్రాలు / యుటిల భాగస్వామ్యంతో 2024 నాటికి దేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి పంపు నీటి కనెక్షన్ను అందించడానికి ఎర్రకోట నుండి 2019 ఆగస్టు 15 న ప్రధాని ప్రకటించిన జల్ జీవన్ మిషన్ అమలులో ఉంది. 2021-22లో జల్ జీవన్ మిషన్ కోసం మొత్తం బడ్జెట్ రూ .50,011 కోట్లు. ఆర్ఎల్బిలు / పిఆర్ఐలకు నీరు మరియు పారిశుద్ధ్యం కోసం 15 వ ఆర్థిక కమిషన్ మంజూరు చేసిన నిధులు రూ .26,940 కోట్లు. అలాగే రాష్ట్ర సొంత వనరులు ఉన్నాయి. ఈ సంవత్సరం గ్రామీణ తాగునీటి సరఫరా రంగంలో రూ .1 లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు పెడుతున్నారు. ఇది గ్రామాల్లో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంచుతోంది.

# 30,455 మెట్రిక్ టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ను.. ఆక్సిజన్ ఎక్స్ప్రెస్లు దేశానికి అందించాయి.

న్యూఢిల్లీ, జూన్ 15:మహారాష్ట్రకు 614 మెట్రిక్ టన్నులు, ఉత్తర ప్రదేశ్కు దాదాపు 3,797 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్కు 656 మెట్రిక్ టన్నులు, ఢిల్లీకు 5,722 మెట్రిక్ టన్నులు, హరియానాకు 2,354 మెట్రిక్ టన్నులు, రాజస్థాన్కు 98 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 3,862 మెట్రిక్ టన్నులు, ఉత్తరాఖండ్కు 320 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 5,054 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్కు 3,744 మెట్రిక్ టన్నులు, పంజాబ్కు 225 మెట్రిక్ టన్నులు, కేరళకు 513 మెట్రిక్ టన్నులు, తెలంగాణకు 2,972 మెట్రిక్ టన్నులు, జార్ఖండ్కు 38 మెట్రిక్ టన్నులు, అసోంకు 480 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ను చేరవేశాయి.

ఉత్తరాఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, హరియానా, తెలంగాణ, పంజాబ్, కేరళ, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్, అసోం రాష్ట్రాలకు ఆక్సిజన్ను చేరవేయడం ద్వారా ఆక్సిజన్ ఎక్స్ప్రెస్లు పై15 రాష్ట్రాలకు ఉపశమనం కలిగించాయి.

ఇప్పటిదాకా మహారాష్ట్రకు 614 మెట్రిక్ టన్నులు, ఉత్తర ప్రదేశ్కు దాదాపు 3,797 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్కు 656 మెట్రిక్ టన్నులు, ఢిల్లీకు 5,722 మెట్రిక్ టన్నులు, హరియానాకు 2,354 మెట్రిక్ టన్నులు, రాజస్థాన్కు 98 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 3,862 మెట్రిక్ టన్నులు, ఉత్తరాఖండ్కు 320 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 5,054 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్కు 3,744 మెట్రిక్ టన్నులు, పంజాబ్కు 225 మెట్రిక్ టన్నులు, కేరళకు 513 మెట్రిక్ టన్నులు, తెలంగాణకు 2,972 మెట్రిక్ టన్నులు, జార్ఖండ్కు 38 మెట్రిక్ టన్నులు, అసోంకు 480 మెట్రిక్ టన్నుల ఆక్సిజన్ను ఆక్సిజన్ ఎక్స్ప్రెస్ రైళ్లు చేరవేశాయి.

ఇప్పటివరకు దేశంలోని 15 రాష్ట్రాల్లోని 39 నగరాలు / పట్టణాల్లో ఆక్సిజన్ ఎక్స్ప్రెస్లు ప్రాణవాయువును చేరవేశాయి. అవి.. ఉత్తరప్రదేశ్లోని లక్నో, వారణాసి, కాన్పూర్, బరేలీ, గోరఖ్పూర్, ఆగ్రా.. మధ్యప్రదేశ్లో సాగర్, జబల్పూర్, కాట్ని, భోపాల్, మహారాష్ట్రలోని నాసిక్, నాగపూర్, పుణే, ముంబై, షోలాపూర్, తెలంగాణలో హైదరాబాద్, హర్యానాలోని ఫరీదాబాద్, గురుగ్రామ్, ఢిల్లీలోని కాంట్, ఓఖ్లా, రాజస్థాన్లో కోటా, కనక్పారా, కర్ణాటకలోని బెంగళూరు, ఉత్తరాఖండ్లోని డెహ్రాడూన్, ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరు, గుంటూరు, తాడిపత్రి, విశాఖపట్నం, తమిళనాడులో చెన్నై, టుటికోరిన్, కోయంబత్తూర్, మదురై, పంజాబ్లోని భటిండా, ఫిల్లౌర్, అస్సాంలోని కమ్రప్ మరియు జార్ఖండ్లోని రాంచీ.

ఆక్సిజన్ సరఫరా స్థానాలతో భారతీయ రైల్వేలు వేర్వేరు మార్గాలను మ్యాప్ చేసింది. రాష్ట్రాలకు ఏవైనా అభివృద్ధి అవసరాలకు సేవలందించేందుకు రైల్వే సిద్ధంగా ఉంది. లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ను తీసుకురావడానికి రాష్ట్రాలు భారత రైల్వేకు ట్యాంకర్లను అందిస్తాయి.

క్లిష్ట సమయాన్ని అధిగమించేందుకు భారతీయ రైల్వే దేశంలోని హపా, బరోడా, ముంద్రా, తూర్పున రూర్కెలా, దుర్గాపూర్, టాటానగర్, అంగుల్ వంటి ప్రదేశాల నుండి ఆక్సిజన్ తీసుకొని.. దానిని ఉత్తరాఖండ్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పంపిణీ చేస్తోంది. రాజస్థాన్, తమిళనాడు, హర్యానా, తెలంగాణ, పంజాబ్, కేరళ, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, అసోం రాష్ట్రాలకు చేరవేస్తోంది.ఆక్సిజన్ కొరత నుంచి ఉపశమనం కలిగించేందుకు, సాధ్యమైనంత త్వరగా గమ్యస్థానాలను చేరుకునేందుకు భారతీయ రైల్వే నూతన ప్రమాణాలను పాటించడం ద్వారా సరికొత్త బెంచ్మార్కును సృష్టిస్తోంది. ఈ క్లిష్టమైన సరుకు రవాణా.. రైళ్ల సగటు వేగం చాలా సందర్భాలలో 55 కన్నా ఎక్కువగా నమోదైంది. అధిక ప్రాధాన్యత కలిగిన గ్రీన్ కారిడార్లో.. సాధ్యమైనంత త్వరగా ఆక్సిజన్ను చేరవేసేందుకు రైల్వే సిబ్బంది రాత్రనకా పగలనకా ఓ సవాలుగా తీసుకొని శ్రమిస్తున్నారు. వివిధ విభాగాల్లోని సిబ్బంది విధుల మార్పు సమయాన్ని ఒక నిమిషానికి తగ్గించారు.ఆక్సిజన్ రవాణాకు ఎటువంటి అంతరాయం కలగకుండా రైల్వే ట్రాక్లను నిరంతరం తెరిచే ఉంచేలా సిబ్బంది అప్రమత్తతను పాటించారు.

రైల్వే సిబ్బంది తీసుకున్న ఈ చర్యల ద్వారా ఇతర సరకు రవాణాకు కూడా ఎటువంటి ఇబ్బంది కలగని రీతిలో ఇవన్నీ జరుగుతున్నాయి. కొత్తగా ఆక్సిజన్ను నింపుకొని బయలుదేరే ప్రక్రియ కూడా సరళంగా ఏమీ ఉండదు. గణాంకాలు ఎప్పటికప్పుడు నవీకరించబడతాయి. ఆక్సిజన్ను నింపుకున్న మరిన్ని ఆక్సిజన్ ఎక్స్ప్రెస్లు తమ ప్రయాణాన్ని ప్రారంభిస్తాయని ఆశిస్తున్నారు.

# ఏపీలో చిన్నారులకు మెరుగైన వైద్యం-ప్రణాళిక సిద్ధం

అమరావతి, జూన్ 15:ఏపీలో థర్డ్ వేవ్ హెచ్చరిక నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నివారణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. చిన్నారులకు మెరుగైన వైద్యం కోసం పీడియాట్రిక్ అంశాల్లో వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసింది. మంగళగిరి ఏపిఐఐసి భవనం 6ఫ్లోర్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కోవిడ్ నివారణ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, కమిటీ కన్వీనర్ ఆళ్ల నాని అధ్యక్షతన జరిగింది. సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, కురసాల కన్నబాబు, రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు సజ్జల రామకృష్ణ రెడ్డి, డాక్టర్ సిదిరి అప్పలరాజు, పలువురు వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్ ఆదేశాల మేరకు జనావాసాలకు దగ్గరిగా ఉండేలా హెల్త్ హబ్ లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో చిన్నారులకు వైద్య చికిత్స సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య శ్రీ అత్యుత్తమ ఆరోగ్య పథకంగా నిలవాలని సీఎం సంకల్పం అని మంత్రులు తెలిపారు. వ్యాక్సిన్ మరింతగా వేగవంతం చేయాలని 5 సంవత్సరాల లోపు తల్లులకు టీకా వేసే కార్యక్రమం ముమ్మరం చేయాలన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అందిస్తున్న వైద్య సేవలు పూర్తిగా ఉచితం అని, థర్డ్ వేవ్ నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్ ముందుగానే పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్స అందించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు.



థర్డ్ వేవ్ లో అవసరమైన అన్ని రకాలు మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అర్హులైన తల్లులకు ఒక రోజు ముందుగానే వ్యాక్సిన్ టోకెన్స్ పంపిణికి ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. బ్లాక్ ఫంగస్ వ్యాధి సోకిన వారికి అన్ని హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందించడానికి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. ఇంజక్షన్స్ బ్లాక్ మార్కెట్ లో విక్రయాలు జరిగితే కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కరోనా కేసులు తగ్గు ముఖం పట్టిన అప్రమత్తంగా ఉండాలని కమిటీ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 2 వేలకు పైబడి బ్లాక్ ఫంగస్ కేసులు నమోదు అయ్యాయి. చిన్న పిల్లలుకు వైద్యం అందించడానికి అదనంగా వైద్యులు, సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అన్ని హాస్పిటల్స్ లో బెడ్స్ అందుబాటులో ఉంచాలని కమటి నిర్ణయించింది.

# మాన్సాస్ ట్రస్టుపై తీర్పు.. అప్పీల్కు వెళ్లనున్న ఏపీ ప్రభుత్వం

అమరావతి, జూన్ 15:మాన్సాస్ ట్రస్టు చైర్మన్ గా అశోక్ గజపతిరాజును పునర్నియమించాలని నిన్న ఏపీ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. అయితే, దీనిపై మళ్లీ అప్పీల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. మాన్సాస్ ట్రస్టు విషయంలో ప్రభుత్వం ఎక్కడా జోక్యం చేసుకోలేదని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీల్ కు వెళుతున్నామని చెప్పారు. అన్యాక్రాంతమైన దేవాదాయ భూములను గుర్తిస్తున్నామని, ప్రభుత్వ చర్యలతో భూఆక్రమణ దారులపై అందరికీ భయం పట్టుకుందన్నారు. మాన్సాస్ ట్రస్టు పరిధిలో అన్యాక్రాంతమైన భూములపైనా విచారణ జరుపుతున్నామని వెల్లడించారు. దేవాదాయ భూములను చంద్రబాబు నాదు పప్పుబెల్లాల్లా పంచారని ఆరోపించారు. దేవాదాయ భూములను సంరక్షించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. మాన్సాస్ ట్రస్టు చైర్మన్ గా పనిచేసిన కాలంలో అశోక్ గజపతి ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. మాన్సాస్ ట్రస్టు చైర్ పర్సన్ గా సంచయిత నియామకాన్ని అశోక్ గజపతి రాజు జీర్ణించుకోలేకపోయారని మంత్రి వెల్లంపల్లి విమర్శించారు.

కాగా, మాన్సాస్, సింహాచలం ట్రస్టుల ఛైర్పర్సన్ నియామక జీవోను సవాలు చేస్తూ కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. సోమవారం(జూన్ 14) దీనిపై విచారణ జరిపిన హైకోర్టు? ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత తన నిర్ణయాన్ని వెల్లడించింది. గతంలో సంచయిత గజపతిరాజును ఛైర్పర్సన్గా నియమిస్తూ ఏపీ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేస్తూ అశోక్ గజపతిరాజును మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్గా పునర్నియమించాలని పేర్కొంది. ప్రస్తుతం ఆ ట్రస్టుకు సంచయిత గజపతిరాజు ఛైర్మన్గా ఉన్న విషయం తెలిసిందే.

# రైతు బంధు పథకం దేశానికే ఆదర్శం



వికారాబాద్, జూన్ 15: రైతు బంధు పథకం దేశానికే ఆదర్శమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మోమిన్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో రైతుబంధు నగదను రైతుల ఖాతాల్లో వేయడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతు బంధు పథకం కొనసాగుతుందన్నారు.

రానున్న రోజుల్లో దాదాపు 63.25 లక్షల రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఎల్లవేళలా రైతుల సంక్షేమం కోసం ఆలోచిస్తారు అని గుర్తుచేశారు.

రైతు బంధు, రైతు బీమా, ఉచిత విత్తనాలు, యాంత్రీకరణ పనిముట్లు, పంట దిగుబడి కొనుగోలు ఇలా ఎన్నో ఆదర్శవంతమైన పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఏ పథకంలోనూ మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు.

# గైర్హాజరు ఎందుకో : బెంగాల్ బీజేపీలో ముదురుతున్న సంక్షోభం



కోల్కతా, జూన్ 15:: పశ్చిమ బెంగాల్ బీజేపీలో సంక్షోభం ముదిరిపోతున్నది. ఎన్నికలు జరిగిన తర్వాత సువేందు అధికారిని బీజేపీఎల్పీ నేతగా ప్రకటించినప్పటి నుంచి పార్టీలో ముసలం మొదలైంది. సోమవారం సాయంత్రం గవర్నర్తో భేటీ సమయంలో దాదాపు 24 మంది బీజేపీ ఎమ్మెల్యేలు గైర్హాజరుతో ఈ వాదనకు మరింత బలం చేకూరిందంటున్నారు రాజకీయ నిపుణులు. వీరంతా తృణమూల్ కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమయ్యారనే ఊహాగానాలు కూడా తీవ్రమయ్యాయి.

పశ్చిమ బెంగాల్ ఎన్నికల సమయంలో తృణమూల్ కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన చాలా మంది తిరిగి సొంతింటికి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నట్లుగా తెలుస్తున్నది. ఇటీవల ముకుల్రాయ్ టీఎంసీలో చేరడంతో బీజేపీ టికెట్పై గెలిచిన వారిలో చాలా మంది తిరిగి టీఎంసీ వైపు చూస్తున్నట్లుగా ఊహాగానాలు జోరందుకున్నాయి. రాష్ట్ర గవర్నర్ జగదీప్ ధంఖర్తో బెంగాల్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి, పార్టీ ఎమ్మెల్యేల ప్రతినిధి బృందం రాజ్ భవన్లో సోమవారం సాయంత్రం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి దాదాపు 24 మంది ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దీంతో వీరంతా టీఎంసీ చేరబోతున్నారనే వదంతులు వినిపిస్తున్నాయి.ఎన్డీటీవీ నివేదిక ప్రకారం, రాష్ట్రంలో జరుగుతున్న అనేక హింసాత్మక, తప్పుడు సంఘటనల గురించి గవర్నర్కు తెలియజేసేందుకు బీజేపీ నాయకుల బృందం గవర్నర్తో సమావేశమైంది. ఈ సమావేశానికి 74 మంది బీజేపీ ఎమ్మెల్యేలకుగాను 24 మంది గైర్హాజరయ్యారు. బీజేపీ ఎమ్మెల్యేలు సువేందును తమ నాయకుడిగా అంగీకరించడం లేదనేది కూడా దీనికి ఒక కారణమై ఉంటుందని నిపుణులు అంటున్నారు.

# వరంగల్ అర్బన్ కలెక్టరేట్ను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్ , జూన్ 15: వరంగల్ అర్బన్ జిల్లా నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పంచాయతీరాజ్శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం పరిశీలించారు. ఈ నెల 21న వరంగల్ జిల్లా పర్యటనకు రానున్న సీఎం కేసీఆర్ కలెక్టరేట్ను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. 24 అంతస్తుల్లో నిర్మించ తలపెట్టిన మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖానకు సైతం సీఎం శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. ప్రతి జిల్లాలో సకల వసతులతో రూ. 57 కోట్లతో కలెక్టరేట్ సముదాయం నిర్మాణం చేపడుతున్నట్లు మంత్రి దయాకర్ రావు పేర్కొన్నారు.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న ఇం'ధనం' ధరలు

(దేశంలో పెట్రోల్, డిజిల్ ధరలు 100/- దాటిన సందర్భంగా)

ప్రజాజీవనం ఇం'ధనం'తోనే ముడిపడి ఉంటుంది. అత్యవసర సరుకుల నుంచి విలాసవంతమైన వస్తువుల వరకు ధరల నియంత్రణ ఇంధన రేట్లతో సంబంధం కలిగి ఉంటాయి. నేడు డిజిల్, పెట్రోల్ ధరలు సెంచరీ దాటి వేగంగా ముందుకు దూసుకుపోతూ, సామాన్యుల బతుకులను మరింత జటిలం చేస్తున్నాయి. కరోనా మహావిపత్తు భయంతో పాటు ఇంధనాల రేట్లు పెరగడం అన్ని వర్గాల ప్రజలను కలవరపెడుతున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిజిల్, పెట్రోల్ ధరల పెరుగుదల పట్ల తమకు ఏ సంబంధం లేదన్నట్లు చేతులు దులుపుకోవడం విచారకరం. దేశంలోనే తొలిసారి 12 జూన్ 2021న రాజస్థాన్ గంగానగర్‌లో డిజిల్ లీటర్ ధర ? 100.05 దాటడం జరిగింది. 29 మే 2021న ముంబాయ్‌లో తొలిసారి పెట్రోల్ లీటరు ధర ? 100.99 చేరడం మనకు తెలుసు. గత 40 రోజుల్లో డిజిల్, పెట్రోల్ ధరలు 23 సార్లు పెరడంతో కరోనా రెండవ వేవ్ వ్యాప్తికి సమానంగా ఇంధనాల ధరలు పెరగడం జరుగుతున్నది. 12 జూన్ 2021 శనివారం లీటరు పెట్రోల్ ధర 27 పైసలు, డిజిల్ ధర 23 పైసలు పెరగడంతో దేశంలో ప్రథమంగా పెట్రోల్, డిజిల్ ధరలు సెంచరీ మైలురాయి దాటడం సామాన్యులను కలవరపెడుతున్నది. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం 04 మే 2021 నుంచి నేటి వరకు పెట్రోల్ ధర లీటరుకు ? 5.72, డిజిల్ ధర ? 6.25 పెరగడంతో వంద మార్కు దాటి దూసుకు పోతున్నది. రాష్ట్రాల పన్నులు (స్టేట్ టాక్స్), లోకల్ లేవీస్ ఆధారంగా ఇంధన ధరలు వివిధ ప్రాంతాల్లో వేరు వేరుగా నిర్ణయించబడతాయి. నేడు దేశ మెట్రో నగరాల్లో అత్యధిక రేట్లు ముంబాయ్‌లో పెట్రోల్ ? 102.30, డిజిల్ ? 94.39 లీటరుకు లభిస్తున్నది. ఇప్పటికే పెట్రోల్ ధర ? 100 మార్కు దాటడం మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, యంపీ మరియు కర్నాటక రాష్ట్రల్లో జరిగింది.

అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం, కేంద్ర రాష్ట్రాల పన్నులు అధికంగా ఉండడంతో పెట్రోల్, డిజిల్ ధరలు రాకెట్ వేగంతో దూసుకు పోతున్నాయి. గత సోమవారం 07 జూన్ చమురు బారెల్ ధర వి 71.49 ఉండగా, వారాంతం శుక్రవారం 11 జూన్ వి 72.69కు పెరిగింది. 01 జూన్ 2021 వివరాల ప్రకారం లీటరు పెట్రోల్‌పై సెంట్రల్ లేవీ 34.8 శాతం, రాష్ట్ర టాక్స్ 23.08 శాతం ఉన్నది. డిజిల్ లీటరు ధరపై సెంట్రల్ లేవీ 37.24 శాతం, స్టేట్ టాక్స్ 14.64 శాతం ఉంటుంది. కరోనా విపత్తు కారణంగా 2020లో అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ ఆర్థికంగా చితికిపోయిన కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ పెంచడం వల్ల పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గలేదు. ఇదే రీతిలో రాష్ట్రాలు కూడా తమ పన్నులను తగ్గించే ప్రయత్నాలు చేయలేదు. 26 జూన్ 2010లో పెట్రోల్, 19 అక్టోబర్ 2014న డిజిల్ ధరలను డీరెగ్యులేట్ చేసిన కేంద్ర ప్రభుత్వం ఐఒసి, బిపిసియల్, హెచ్‌పిసియల్ లాంటి పబ్లిక్ సెక్టార్ కంపెనీలకు దేశీయ ధరలు పెంచుకునే అధికారాన్ని 'డైనమిక్ ఫ్యుయల్ ప్రైసింగ్ వ్యవస్థ' ద్వారా కట్టబెట్టడంతో ధరల నియంత్రణ ప్రభుత్వాలపై లేకుండా పోయింది. పెట్రోల్, డిజిల్ ధరలను ప్రభావితం చేసే అంశాల్లో ముడి చమురు ధరలు, డిమాండ్ పెరగడం, సప్లై డిమాండ్‌ల మధ్య వ్యత్యాసం, కేంద్ర రాష్ట్రాల పన్నులు, డాలర్ మారకం రేటు, రవాణా చార్జీలు లాంటివి ముఖ్యమైనవిగా గుర్తించాలి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ రిటైల్ ధర ? 91.38 ఉన్నట్లు అయితే అందులో చమురు కంపెనీల డీలర్ బేస్ ప్రైస్ (రవాణాతో కలిపి) ? 29.7, స్టేట్ టాక్స్ ? 25, సెంట్రల్ టాక్స్ ? 33, డీలర్ కమీషన్ ? 3.69 ఉంటుంది. 01 ఫిబ్రవరీ2021 వివరాల ప్రకారం ఇండియాలోకి రాష్ట్రాల్లో మహారాష్ట్ర థానేలో స్టేట్ టాక్స్ అత్యధికంగా ? 26.86, మహారాష్ట్ర ఇతర ప్రాంతాల్లో ? 26.22, యంపీలో ? 25.96, ఆంధ్రప్రదేశ్‌లో ? 24.69, రాజస్థాన్‌లో ? 24.68గా వసూలు చేయబడుతున్నది. కరోనా విపత్తు నుంచి కోలుకుంటున్న వినియోగదారులను రక్షించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిజిల్, పెట్రోల్‌పై విధిస్తున్న పన్నులను కొంత మేరకైన తగ్గించే దిశగా ఆలోచించాలి. అస్సాం ప్రభుత్వం రాష్ట్ర పన్నులను లీటరుకు ? 5, మేఘాలయ ? 7 మేరకు తగ్గించడం హర్షదాయకం. ఈ రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలు కూడా తమ పన్నులను తగ్గించాలని వేడుకుంటున్నారు. చమురు ధరలతో మార్కెట్‌లో అన్ని సరుకులు/వస్తువుల ధరలు పెరగడం, ద్రవ్యోల్బనం ప్రభావితం కావడం జరుగుతుంది. కోవిడ్-19 కల్లోలంలో పేదరికం పెరిగిన నేపథ్యంలో మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు డిజిల్, పెట్రోల్ ధరలకు రెక్కలు రావడం నిరుపేదలను మరింత సంక్షోభంలోకి నెట్టినట్లు అవుతున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ పన్నులను సత్వరమే తగ్గించి పేదలను ఆదుకోవాలని సగటు బాధ్యతగల భారతీయులు ఆశిస్తున్నారు.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# తమ కలను సాకారం చేసిన ప్రభుత్వం : సంతోష్‌బాబు సతీమణి

సూర్యాపేట, జూన్ 15: : సూర్యాపేటలో కర్నల్ సంతోష్‌బాబు విగ్రహం పెట్టాలనే తమ కలను ప్రభుత్వం సాకారం చేసిందని సంతోష్‌బాబు సతీమణి సంతోషి అన్నారు. భారత్-చైనా సరిహద్దులో విధులు నిర్వర్తిస్తూ భారతావని కోసం వీరోచితంగా పోరాడి అమరుడైన కర్నల్ సంతోష్ బాబు తొమ్మిది అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి కేటీఆర్ మంగళవారం సూర్యాపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సంతోష్‌బాబు సతీమణి పాల్గొని మాట్లాడారు.

సంతోష్‌బాబు మరణంతో తమ కుటుంబం కుంగిపోయిందన్నారు. పెద్దదిక్కు కోల్పోయిన తమ కుటుంబానికి ప్రభుత్వం ఎంతో చేయూతనిచ్చిందని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అమర సైనికుడి కుటుంబానికి సీఎం కేసీఆర్ సాయం చేశారన్నారు. ప్రాణాలు తేలేం కానీ, మీకు అండగా నిలుస్తామని సీఎం భరోసా ఇచ్చారు. రూ.5 కోట్ల సాయం చేసి, ఇంటిస్థలం ఇచ్చి, గ్రూప్ వన్ కేడర్‌లో ఉద్యోగం ఇచ్చారన్నారు. తమ కుటుంబాన్ని సీఎం కేసీఆర్ తన ఇంటికి ఆహ్వానించి భోజనం పెట్టిన ఆ రోజుని జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. తనను కన్న కూతురిలా చూసుకుని ఓదార్చి సీఎం ధైర్యం చెప్పారన్నారు.

# రైతుబాంధవుడు కేసీఆర్

- కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాల అమలు
- రైతును రాజును చేయడమే టీఆరెస్ లక్ష్యం

వేములవాడ అర్బన్ ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు

రాజన్న సిరిసిల్ల, జూన్ 15(నేటినిజం ప్రతినిధి): రైతు కష్టాలు తెలిసిన రైతుబాంధవుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని వేములవాడ అర్బన్ ఎంపీపీ బూర వజ్రమ్మ బాబు కొనియాడారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతుబంధు పథకం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఎంపీ బూర వజ్రమ్మ బాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి అనంతరం ఆమె మాట్లాడుతూ కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు. రైతును రాజును చేయడమే టీఆరెస్ పార్టీ లక్ష్యమని అందులో భాగంగా టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు, రైతులకు పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న టీఆరెస్ పార్టీకి, కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలువాల్సిన బాధ్యత ప్రతి తెలంగాణ పౌరునిపై ఉందని, టీఆర్ఎస్ కు అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మ్యాకలరవి,వైస్ ఎంపీపీ ఆర్.సి రావు,మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఉ రిడి రాంరెడ్డి, కోఆప్షన్ సభ్యులు,టీ ఆర్ ఎన్ పార్టీ ఎంపీటీసీలు సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు .



# ఏటి యాదవ్ సహకారంతో 2 వరోజు అన్నదానం

రాజన్న సిరిసిల్ల, జూన్ 15(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో నివసిస్తున్న యాచకులకు, అనాథలకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఫౌట్రీఫామ్ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ,శాభాష్ పల్లి మాజీ సర్పంచ్ ఏటి యాదవ్ 2వ రోజు అందించిన ఆర్థిక సహాయంతో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాగుల విష్ణు ప్రసాద్ చేతుల మీదుగా మంగళ వారం అన్నదానం చేశారు .ఈ కార్యక్రమంలో సగ్గు రాహుల్ పటేల్, లింగం రాకేశ్, షఫి, నాగుల వంశీ తదితరులు పాల్గొన్నారు .



# యాదాద్రి ఆలయ పునర్నిర్మాణ పనులను తిలకించిన సీజేఐ



యాదాద్రి భువనగిరి, జూన్ 15: : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ సతీసమేతంగా యాదాద్రీశుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన ఆలయ పునర్నిర్మాణ పనులను తిలకించారు. ప్రధాన ఆలయానికి ఉత్తర దిశలో చేపట్టిన నిర్మాణ పనులు, ప్రెసిడెన్షియల్ విల్లా కాంప్లెక్స్ పనులు, ఆలయ నగరిని జస్టిస్ ఎన్వీ రమణ పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును అధికారులు ఆయనకు వివరించారు. యాదాద్రి కళావైభవాన్ని ఆర్కిటెక్ట్ ఆనంద్‌సాయి సీజేఐకి వివరించారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హోదాలో తొలిసారి ఆయన రాష్ట్రానికి వచ్చిన విషయం తెలిసిందే. దేశ అత్యున్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి యాదాద్రి పర్యటనకు రావడంతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఆయన వెంట దేవాదాయశాఖ కమిషనర్, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ మహేష్ భగవత్, ఆలయ ఈఓ గీతారెడ్డి, ఆలయ చైర్మన్ నర్సింహమూర్తి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కర్ఫ్యూ ఉండగా వేలం ఎలా నిర్వహిస్తారు?

అమరావతి, జూన్ 15:ఏపీలో దేవాదాయ భూములను బహిరంగ వేలం వేయాలన్న ఆదేశాలు సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ ను ఏపీ హైకోర్టు విచారించింది. కొవిడ్, కర్ఫ్యూ ఉండగా ఎలా బహిరంగ వేలం నిర్వహిస్తారని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. వేలం కోసం కృష్ణా జిల్లా పెద్ద కళ్లెపల్లిలో ఆలయం పిలిచిన టెండర్ ఆదేశాలు హైకోర్టు రద్దు చేసింది. ఈ విషయమై కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణ జులై7కి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు తెలిపింది.

# ఇక పేటీఎంలోనూ వ్యాక్సిన్ అపాయింట్‌మెంట్ బుకింగ్

న్యూఢిల్లీ, జూన్ 15: డిజిటల్ పేమెంట్స్ యాప్ పేటీఎం ఓ కొత్త ఫీచర్ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇక నుంచి పేటీఎంలోనే యూజర్లు కరోనా వ్యాక్సిన్ అందుబాటులో ఉన్న స్లాట్లను చూడటంతోపాటు అపాయింట్‌మెంట్ కూడా బుక్ చేసుకోవచ్చు. పేటీఎం యూజర్లు కొవాగ్జిన్, కొవిషీల్డ్ వ్యాక్సిన్లు వేసే తమకు దగ్గరలోని సెంటర్లను వెతకడంతోపాటు అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవచ్చు అని ఆ సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది.

సులువుగా వ్యాక్సినేషన్ సెంటర్లను తెలుసుకొని అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవడానికి ఇది పనికొస్తుందని చెప్పింది. గత మే నెలలోనే వ్యాక్సిన్ ఫైండర్ ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది పేటీఎం. తాజాగా బుకింగ్ చేసుకునే వీలు కూడా కల్పించింది. పేటీఎం సహా మరో పది వరకూ సంస్థలు వ్యాక్సిన్ బుకింగ్స్ కోసం అనుమతి ఇవ్వాలని కోరినట్లు ఈ మధ్యే కొవిన్ హెడ్ ఆర్ఎస్ శర్మ వెల్లడించారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ పెద్ద పీట ఉప సర్పంచ్ తాడెం శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జూన్ 15(నేటినిజం ప్రతినిధి): ప్రజా సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామ ఉపసర్పంచ్ తాడం శ్రీనివాస్ అన్నారు. ఆ గ్రామానికి చెందిన నేరెళ్ళ బాలకృష్ణకు ఆసుపత్రి చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే రమేశ్ బాబు చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 35 000 మంజూరు కాగా మంగళవారం ఉప సర్పంచ్ శ్రీనివాస్, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మెడికల్ రాజిరెడ్డి బాధితుడు బాలకృష్ణ కుటుంబాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ అర్హులైన పేదలందరూ ప్రశాంతమైన జీవితం గడిపేందుకు తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వాటిని అర్హులందరికీ అందేలా చూస్తోందన్నారు. కరోనా వేళ కూడా పథకాలను ఆపలేదని తెలిపారు. మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్,మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రమేశ్ బాబు,స్థానిక సర్పంచ్ఉరిడి రాంరెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మెన్ఉ రిడి ప్రవీణ్ కు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడి గట్ల సప్ప హరికృష్ణ , మాజీ వార్డు సభ్యులు గుండెల్లి రాజు,కుసుమల్లయ్య ,పార్వతి అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# ప్రజలకు సుపరిపాలన అందించేందుకే కలెక్టరేట్ల నిర్మాణం

వరంగల్ అర్బన్, జూన్ 15:: రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలనను మరింత చేరువ చేసేందుకే నూతన కలెక్టరేట్లను నిర్మిస్తున్నామని పంచాయతీ రాజ్, శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. హన్మకొండలో సిద్ధమవుతున్న నూతన సమీకృత కలె క్టరేట్ భవనాన్ని రాజ్యసభ సభ్యుడు బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి మంత్రి పరిశీలించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21న జిల్లాకు ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న వరంగల్ అర్బన్ కలెక్టరేట్ కాంప్లెక్స్ ను లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. అదే విధంగా 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణానికి కూడా భూమి పూజ చేస్తారని మంత్రి తెలిపారు. వరంగల్ అర్బన్ కలెక్టరేట్ భవనానికి 35 కోట్ల రూపాయల తో అంచనాలు రూపొందించగా.. దాదాపు 57 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయం అయినట్లు తెలిపారు.

ఈ కలెక్టరేట్ కాంప్లెక్స్ మొత్తం దాదాపు ఒక లక్షా 57 వేల అడుగుల విస్తీర్ణం కలిగి ఉందని వివరాలను వెల్లడించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని నిర్మిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, అభివృద్ధి కోసమే చిన్న జిల్లాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ రాష్ట్రంగా తీర్చేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, సీసీఎఫ్ ఆశ, డీఎఫ్ఓ అర్పన, డీఆర్వో వాసు చంద్ర, ఆర్ అండ్ బీ ఎస్ఈ. నాగేందర్ రావు అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న 58 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ స్వాధీనం

రాజన్న సిరిసిల్ల, జూన్ 15(నేటినిజం ప్రతినిధి): అక్రమంగా రవాణా చేస్తున్న 58 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు.మంగళవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ పిడిఎస్ రైస్ రవాణా చేస్తున్న వారి వివరాలు వెల్లడించారు.

తేదీ 15.6.2021 మంగళవారం ఉదయము సిరిసిల్ల లోని రగుడు వద్ద గల రేవతి రైస్ మిల్లు వద్ద పౌర సరఫరాల శాఖ తరుపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారు పేద ప్రజలకు కిలోకు రెండు రూపాయల చొప్పున పంపిణి చేసే బియ్యం కొందరు వ్యక్తులు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం రాగా సిరిసిల్ల పోలీస్, పోలీస్ సిబ్బంది వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించగా అక్కడ ఒక ఐచర్ వ్యాన్ నెంబర్ ఒఖ 04 ఎచీ 1691, గల దానిలో వంద బస్తాల 50 క్వింటాల్ల పి.డి.యస్ బియ్యం , పిక్ అప్ వ్యాన్ ఒఖ 28 ఎఆ 6742 లో పదహారు బస్తాల 8 క్వింటాల్ల పి.డి.యస్ బియ్యం, మొత్తం 58 క్వింటాల్ల పి.డి.యస్ బియ్యం గలవు, వ్యాన్ డ్రైవర్ అయిన టేకు సంతోష్ తండ్రి ; మల్లేశం, వయసు; 30 సం లు కులం బేడబుడిగె జంగం నివాసం; రేకుర్తి కరీంనగర్ మరియు పిక్ అప్ వ్యాన్ డ్రైవర్ మోతె రాము, తండ్రి; రాజయ్య, వయసు ; 25 సం లు కులం ; బేడబుడిగె జంగం, నివాసం ; మానకొండూర్ అనువారిని పట్టుకుని విచారించగా ఈ రెండు వాహనముల ఓనర్ అయిన పర్వతం తిరుపతి, నివాసం: రేకుర్తి అని, తమ ఓనరు సుల్తానాబాద్ ప్రాంతం లో పి డి యస్ బియ్యం లబ్ది దారుల వద్ద నుండి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడికి రేవతి రైస్ మిల్లు రగుడుకు తరలించి ఎక్కవ ధరకు రేవతి రైస్ మిల్లు ఓనరు కమటాల విశ్వేశం నివాసం ; శివనగర్ సిరిసిల్ల అనునతనికి అమ్మినామని తెలిపినారు, ఇట్టి బియ్యంను, రైస్ మిల్లులో పట్టిన బియ్యంలో కలిపి ఎక్కువ ధరకు ప్రజలకు అమ్మి ప్రజలను రైస్ మిల్లు యాజమాన్యం వారు మోసం చేస్తున్నట్లు తెలిపినారు, కావున డ్రైవర్ లు అయిన టెకు సంతోశ్, మోతె రాము, వాహనముల యొక్క ఓనర్ పర్వతం తిరుపతి, అలాగే రైస్ మిల్లు ఓనరు కముటాల విశ్వేశం లపై క్రిమినల్ కేసు నమోదు చేయడము జరిగినది మరియు ఇట్టీ బియ్యంను పట్టుకున్న పోలీస్ సిబ్బంది యగు, డీఎస్పీ పి. చంద్ర శేఖర్, సిరిసిల్ల ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ జి. సుధాకర్, పోలీస్, సిబ్బంది సంధ్య, వుమెన్ పి.యస్ ఐ, మరియు బి. మల్లికార్జున స్వామి, వి. రామ్మోహన్, కె. గోపాల్, మరియు బి. దాసు ను జిల్లా ఎస్పీఅభినందించినారు. ఈ సమావేశంలో సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ ,సి.ఐ అనిల్ కుమార్ ఎస్.ఐ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.






# డ్రైనేజీల్లో చెత్త తొలగింపు పనులను పరిశీలించిన మంత్రి తలసాని



హైదరాబాద్ , జూన్ 15:నగరంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్రైనేజీల్లో చెత్త తొలగింపు పనులపై అధికారులు దృష్టి సారించారు. ఈ క్రమంలో ఆ పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ఉదయం పరిశీలించారు. నిన్న బేగంపేటలో పనులను పరిశీలించిన మంత్రి తలసాని, ఇవాళ బంజారాహిల్స్ పెన్షన్ ఆఫీస్ వద్ద నాలాలో చెత్త తొలగింపు పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయిన ప్రాంతాల ఫోటోలను, వివరాలను 9848021665 నంబర్‌కు వాట్సాప్ చేస్తే మరమ్మతులు చేస్తామని మంత్రి చెప్పారు. మంత్రి తలసాని వెంట నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ పీ ప్రవీణ్య ఉన్నారు.

# రోడ్లపై నిలిచిన నీటిని వెంటనే తొలగించాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్, జూన్ 15:: వర్షాకాలంలో ఎక్కడికక్కడ నీళ్లు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఇబ్బంది కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై నిలిచిన నీటిని జూబ్లీ మార్కెట్ ప్రాంతాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన రహదారిపై నిలిచిన నీటిని త్వరగా తొలగించాలని తెలిపారు.

అలాగే శాశ్వత పరిష్కారం చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జూబ్లీ మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడ వర్షం తో ఏర్పడిన బురద తొలగించాలన్నారు. మార్కెట్ కు ఇరువైపులా కంచె ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీ మార్కెట్ లో మిగిలి ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

# ఏపీలో కొత్తగా 5741 కరోనా కేసులు.. 53 మంది మృతి

అమరావతి, జూన్ 15: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో కొత్తగా 5,741 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కాగా కొవిడ్-19తో 53 మంది మరణించారు. తాజా కేసులతో కలుపుకుని ఏపీలో కరోనా కేసుల సంఖ్య 18,20,134కు చేరుకుంది. వీటిలో యాక్టివ్ కేసుల సంఖ్య 75,134గా ఉంది.

జిల్లాల వారీగా తాజా కొవిడ్ మరణాలు ఈ విధంగా ఉన్నాయి. చిత్తూరులో అత్యధికంగా 12 మంది చనిపోగా తూర్పుగోదావరిలో ఆరుగురు, వైఎస్ఆర్ కడప, కృష్ణ, ప్రకాశం, శ్రీకాకుళం, విశాఖపట్నంలో నలుగురు చొప్పున, అనంతపూర్, గుంటూరు, పశ్చిమ గోదావరిలో ముగ్గురు చొప్పున, కర్నూల్, నెల్లూరు, విజయనగరంలో ఇద్దరు చొప్పున మరణించారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com